3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 10 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 313/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా..

## ఆరు నెలల్లో వ్యవస్థను...

# గాడిన పెట్టాం

- కూటమి ప్రభుత్వానికి కేంద్రం బాగా సహకరిస్తోంది
- అధికారంలోకి వచ్చాక అన్ని శాఖలపైనా సమీక్ష చేశాం
- ఎవరూ ఊహించని విధంగా 6 నెలల్లో వ్యవస్థలను గాడిలో పెట్టాం
- అందరూ ఆశ్చర్యపడేలా పథకాలు అమలు చేస్తున్నాం
- ధాన్యం కొనుగోళ్లపై ఒక్క రైతు కూడా ఫిర్యాదు చేయలేదు
- అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేలు ఇస్తాం
- ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం
- రైతులకు రూ.145 కోట్లతో యంత్ర పరికరాలు ఇచ్చేందుకు చర్యలు
- రూ.860 కోట్లతో రహదారులు బాగు చేస్తున్నాం
- సంక్రాంతికి రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నది మా లక్ష్యం
- వైకాపా నేతలు రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారు
- విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ఉండేందుకు సీఎం ప్రయత్నం చేస్తున్నారు
- కాస్త ఆలస్యమైనా సూపర్-6 పథకాలన్నీ తప్పక అమలు చేస్తాం
- మంత్రి అచ్చెన్నాయుడు



**పార్వతీపురం:** కూటమి ప్రభుత్వానికి కేంద్రం బాగా సహకరిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అధికారంలోకి వచ్చాక అన్ని శాఖలపైనా సమీక్ష చేశామని, ఎవరూ ఊహించని విధంగా 6 నెలల్లో వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సోమవారం ఆయన పర్యటించారు. అందరూ ఆశ్చర్యపడేలా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. "ధాన్యం కొనుగోళ్లపై ఒక్క రైతు కూడా ఫిర్యాదు చేయలేదు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేలు ఇస్తాం. ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా రైతుల కోసం అనేక ..2లో..

## ఏపీ రాజధాని పక్కనే...

# బ్రహ్మ కైలాసం..!

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి..





- పచ్చటి ప్రకృతి రమణీయతకు దగ్గరగా కైలాసాన్ని తలపించే ఈ క్షేత్రం..
- బ్రహ్మకైలాసంగా ప్రసిద్ధి చెందింది..
- ఈ కొండ పైనుంచి ఎటు చూసినా వలయాకారంలో కొండలే కనిపిస్తాయి
- ఏదో ఒక కొత్త లోకంలో ఉన్నట్టుగా కనిపిస్తుంది..ఈ పురాతన ఆలయం ఎప్పుడో శిథిలమైంది
- ఎంతో ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ఆలయం చరిత్రలో మరుగున పడిపోయింది
- శతాబ్దాల పరంపరలో ఎందరో రాజులు ఈ ఆలయాన్ని పునఃప్రతిష్ఠ చేస్తూ వచ్చారు
- చివరగా పల్లవురాజైన నాగదేవరాజు పునఃప్రతిష్ఠ చేశారని తెలుస్తోంది
- శ్రీకృష్ణ దేవరాయులు సేనాని తన సైన్యంతో వెళ్లేటప్పుడు దారితప్పి.. ఈ ప్రాంతానికి వచ్చారు
- ఈ అద్భుతమైన ప్రాంతం గురించి శ్రీకృష్ణదేవరాయలుకు చెప్పడంతో ఆయన కూడా ఇక్కడికి వచ్చారు
- పల్లవరాజుల అంతంతో ఆ ఆలయం ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది
- ఈ ఆలయం వద్దకు వెళ్లటానికి వీల్లేకుండా కొండపై చెట్లు మూసుకుపోయాయి
- దాదాపుగా 2500 ఎకరాల విస్తీర్ణం కలిగిన బ్రహ్మయ్యలింగేశ్వరస్వామి చెరువు ఇక్కడ ఉంది
- ఈ చెరువులో బోటింగ్ ఏర్పాటు చేస్తే.. మంచి పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చెందుతుంది
- ఈ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేయాలని పర్యాటకులు చెబుతున్నారు

2లో

పచ్చటి ప్రకృతి రమణీయతకు దగ్గరగా కైలాసాన్ని తలపించే ఈ క్షేత్రం.. బ్రహ్మకైలాసంగా ప్రసిద్ధి చెందింది. బ్రహ్మలింగేశ్వరుడు కొలువైన శివలింగాలపురం కొండ చుట్టూ ఒక గుండ్రటి ఆకారంలో చుట్టూ కొండలు ఉన్నాయి. ఈ కొండ పైనుంచి ఎటు చూసినా వలయాకారంలో కొండలే కనిపిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఏదో ఒక కొత్త లోకంలో ఉన్నట్టుగా కనిపిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే మనం భూమి మీద కాకుండా మరో గ్రహంలో ఉన్నామా..? అన్న భ్రమలోకి వెళతాము. అందుకే దీన్ని బ్రహ్మ కైలాసంగా భావిస్తారు. ఎంతో ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ఆలయం చరిత్రలో మరుగున పడిపోయింది. ఈ పురాతన ఆలయం ఎప్పుడో శిథిలమైంది. శతాబ్దాల పరంపరలో ఎందరో రాజులు ఈ ఆలయాన్ని పునఃప్రతిష్ఠ చేస్తూ వచ్చారు. చివరగా పల్లవురాజైన నాగదేవరాజు పునఃప్రతిష్ఠ చేశారని తెలుస్తోంది. శ్రీకృష్ణ దేవరాయులు సేనాని తన సైన్యంతో

## నంద్యాల జిల్లాలో ప్రేమోన్మాది

# ఘాతుకం..!!


- యువతిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ప్రేమోన్మాది!
- నంద్యాల జిల్లా నందికొట్కూరు లోని బైరెడ్డి నగర్‌లో ఉంటున్న లహరి..
- స్థానిక నంది కాలేజీలో ఇంటర్ సెకండియర్ ఎంపీసీ చదువుతోంది
- రాఘవేంద్ర అనే యువకుడు కేవలం పరిచయస్తుడు మాత్రమే
- ప్రేమించాలని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు
- ఎగ్జామ్స్ దగ్గరగా ఉండటంతో లహరి చదువు మీద శ్రద్ధ పెట్టింది
- ఆవేశం కసి పెంచుకున్న రాఘవేంద్ర..
- ఈ తెల్లవారుజామున అమ్మమ్మ ఇంటిలో ఉండగా ఇంటిలోకి
- వచ్చి పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు... తను నిప్పు పెట్టుకున్నాడు
- ఒళ్లంతా కాలిపోయింది. లహరి అక్కడే మృతి చెందింది..
- రాఘవేంద్ర పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు

2

నంద్యాల జిల్లా నందికొట్కూరు లోని బైరెడ్డి నగర్‌లో ఉంటున్న లహరి.. స్థానిక నంది కాలేజీలో ఇంటర్ సెకండియర్ ఎంపీసీ చదువుతోంది. స్వగ్రామం వెల్దుర్తి మండలం రామళ్లకోట. అయితే తండ్రి మృతి చెందడంతో నందికొట్కూరులో అమ్మమ్మ దగ్గర ఉంటూ చదువుతోంది. అదే మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర అనే యువకుడు కేవలం పరిచయస్తుడు మాత్రమే. ప్రేమించాలని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. ఎగ్జామ్స్ దగ్గరగా ఉండటంతో లహరి చదువు మీద శ్రద్ధ పెట్టింది. ఆవేశం కసి పెంచుకున్న రా



ఘవేంద్ర.. ఈ తెల్లవారుజామున అమ్మమ్మ ఇంటిలో ఉండగా ఇంటిలోకి వచ్చి పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు. తను



## ధూంధాంగా తెలంగాణ తల్లి

## విగ్రహం ఆవిష్కరణ

తెలంగాణ సెక్రటేరియట్‌లో అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.. ఉద్యమకారులు పలువురు అభిప్రాయాలను తీసుకుని ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపకల్పన తెలంగాణ తల్లి రూపమిదే.. విగ్రహం మెడలో గుండుపూసలు, హారం ఉన్నాయి

తెలంగాణ సెక్రటేరియట్‌లో అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరిగింది. సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఉద్యమకారులు పలువురు అభిప్రాయాలను తీసుకుని ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపకల్పన చేశారు.. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో, తెలంగాణ పల్లె పడుచుగా విగ్రహాన్ని తీర్చిదిద్దారు. తెలంగాణ తల్లి రూపమిదే.. విగ్రహం మెడలో గుండుపూసలు, హారం ఉన్నాయి. మెడకు కంటె.. ముక్కుపుడక, చెవిదిద్దులను పొందుపర్చారు. హరిత విప్లవానికి చిహ్నం ..2వ పేజీలో

## తప్పు చేసిన వారెవరినీ..

# వదిలే ప్రసక్తే లేదు..!

- గత వైకాపా ప్రభుత్వంలో అధికారులను విపరీతంగా బెదిరించారు
- కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అందరినీ బెదిరించారన్నారు
- విజయవాడలో సబ్‌జైలును ఆమె ఆకస్మికంగా సందర్శించి ఖైదీలతో ముఖాముఖి

- ప్రజలు మంచి నిర్ణయం తీసుకుని మాకు అధికారమిచ్చారు
- ఖైదీని ఖైదీలా.. ముద్దాయిని ముద్దాయిలా చూడాలి
- తప్పు చేసిన వారెవరినీ వదిలే ప్రసక్తే లేదు
- కచ్చితంగా నిఘా ఉంటుంది.. చర్యలు తప్పవు.
- సబ్ జైలు మౌలిక వసతులపై ఆరా తీశాం
- జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై వివరాలు సేకరించాం
- విచారణ జరుగుతోంది. రెండు రోజుల్లో నివేదిక వస్తుంది
- దానిపై త్వరలో చర్యలు తీసుకుంటాం
- విజయసాయి రెడ్డిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తాం
- కాకినాడ పోర్టు కేసులో విచారణ జరుగుతోంది
- వైకాపా నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు : హోంమంత్రి అనిత




**విజయవాడ:** గత వైకాపా ప్రభుత్వంలో అధికారులను విపరీతంగా బెదిరించారని హోంమంత్రి అనిత విమర్శించారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అందరినీ బెదిరించారన్నారు. విజయవాడలో సబ్‌జైలును ఆమె ఆకస్మికంగా సందర్శించి ఖైదీలతో ముఖాముఖి నిర్వహించారు. "ప్రజలు మంచి నిర్ణయం తీసుకుని మాకు అధికారమిచ్చారు. ఖైదీని ఖైదీలా.. ముద్దాయిని ముద్దాయిలా చూడాలి. తప్పు చేసిన వారెవరినీ వదిలే ప్రసక్తే లేదు. కచ్చితంగా నిఘా ఉంటుంది.. చర్యలు తప్పవు. సబ్ జైలు మౌలిక వసతులపై ఆరా తీశాం. జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై వివరాలు సేకరించాం. విచారణ జరుగుతోంది. రెండు రోజుల్లో నివేదిక వస్తుంది. దానిపై త్వరలో చర్యలు తీసుకుంటాం. తమ తప్పులు బయట పడుతున్నాయన్న భయంతో విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి ఆయనది కాదు. విజయసాయి రెడ్డిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తాం. కాకినాడ పోర్టు కేసులో విచారణ జరుగుతోంది. వైకాపా నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. జగన్ అండ్ కో ఏపీ సంపదను దోచుకున్నారు" అని అనిత విమర్శించారు.

సూర్య



# నంద్యాల జిల్లాలో ప్రేమోన్మాది ఘాతుకం..

**(మొదటిపేజి తరువాయి)** నిప్పు పెట్టుకున్నాడు. ఒళ్లంతా కాలిపో యింది. లహరి అక్కడే మృతి చెందింది. రాఘవేంద్ర పరిస్థితి విషమంగా ఉండ టంతో ఆసుపత్రికి తరలించారు. రాఘు వేంద్రకు ఏదైనా ప్రాణాపాయం ఉండొచ్చని అనుమానంతో రహస్యంగా చికిత్స అందిస్తున్నారు. సంఘటన జరిగిన ఇంటిని నంద్యాల ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా పరిశీలించి బాధితులను పరామర్శించారు. స్థానికంగా విషాదం నెలకొంది. నందికొట్కూరు బైరెడ్డి నగర్ ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. లహరి బంధువులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



నంద్యాల ఎస్పీ మాట్లాడుతూ.. లహరి నందికొట్కూరులో ఇంటర్మీడియట్ చదువుతుందని, గతంలో అమ్మాయి, అబ్బాయికి పరిచయం ఉందని, ఇద్దరు వెల్దుర్తి మండలంలో చదువుకున్నారని అన్నారు. అమ్మాయి వాళ్ళ తాత ఇంట్లో ఉంటూ చదువుకోవడానికి వచ్చిందని, ఉదయం 3 గంటలకు సమయంలో ఇద్దరు సూసైడ్ కు ప్రయత్నం చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. రాఘవేంద్ర అమ్మాయి లహరిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించారని ఎస్పీ తెలిపారు. సంఘటన స్థలంలో అన్ని క్లూస్ సేకరిస్తున్నామని, లహరి పోస్ట్ మార్టంకు తరలించినట్లు చెప్పారు.

### ఏపీ రాజధాని పక్కనే

## బ్రహ్మ కైలాసం.!

**(మొదటిపేజి తరువాయి)** వెళ్లేటప్పుడ దారితప్పి.. ఈ ప్రాంతానికి వచ్చారు. ఈ అద్భుతమైన ప్రాంతం గురించి శ్రీకృష్ణదేవరాయలుకు చెప్పడంతో ఆయన కూడా ఇక్కడికి వచ్చారు. పల్లవరాజుల అంతంతో ఆ ఆలయం ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. కాలక్రమంలో ఆలయం కూడా శిథిలమైంది. ఈ ఆలయం వద్దకు వెళ్లటానికి వీల్లేకుండా కొండపై చెట్లు మూసుకుపోయాయి. శతాబ్దాల చరిత్ర గలిగిన బ్రహ్మయ్యలింగం క్షేత్రం పర్యాటక ప్రాంతంగా కూడా ప్రసిద్ధిచెందడానికి ప్రత్యేక ఆకర్షణలు ఉన్నాయి. దాదాపుగా 2500 ఎకరాల విస్తీర్ణం కలిగిన బ్రహ్మయ్యలింగేశ్వరస్వామి చెరువు ఇక్కడ ఉంది. ఈ చెరువుకు ప్రస్తుతం 1200 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. కొండల దిగువున ఈ చెరువు ఉండటంతో అత్యద్భుతంగా కనిపిస్తుంది. ఈ చెరువులో బోటింగ్ ఏర్పాటు చేస్తే.. మంచి పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతానికి సహజంగా ఉన్న ప్రకృతి వన్నె తెస్తాయి. బ్రహ్మ కైలాసం నుంచి చూస్తే ఇక్కడే గంటలకొద్దీ గడిపేయాలనిపించేలా ఇక్కడి వాతావరణం ఉంటుంది. అందుకే ఈ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేయాలని పర్యాటకులు చెబుతున్నారు.

## ఆరు నెలల్లో వ్యవస్థను గాడిన పెట్టాం

**(మొదటిపేజి తరువాయి)** కార్యక్రమాలు చేపడుతున్నాం. రైతులకు రూ.145 కోట్లతో యంత్ర పరికరాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ.860 కోట్లతో రహదారులు బాగు చేస్తున్నాం. సంక్రాంతికి రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వైకాపా నేతలు రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ఉండేందుకు సీఎం ప్రయత్నం చేస్తున్నారు. కాస్త ఆలస్యమైనా సూపర్-6 పథకాలన్నీ తప్పక అమలు చేస్తాం" అని అచ్చెన్నాయుడు అన్నారు.

### ధూంధాంగా తెలంగాణ తల్లి

## విగ్రహాం ఆవిష్కరణ..

**(మొదటిపేజి తరువాయి)** ఆకుపచ్చ చీర.. చేతులకు మట్టిగాజులు.. ఎడమ చేతిలో సంప్రదాయ పంటలైన జొన్న, సజ్జ, మక్క, వరి కంకులు.. కుడి చేతితో ప్రజలకు అభయ



హస్తం.. కాళ్లకు కడియాలు, మట్టెలు... ఇక ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పాదపీఠంలో బిగించిన పిడికిళ్లు... పాదపీఠంలో ఉన్న చేతులు తల్లిని మోస్తున్న సంకేతం.. చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారలక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశారు. లక్ష మంది మహిళల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. సచివాలయ ప్రాంగణాన్ని అధికారులు సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. కొత్తగా ఫౌంటెన్‌ను నిర్మించారు. విగ్రహానికి రెండువైపులా వేదికలను ఏర్పాటు చేశారు. ఒకవైపు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనుండగా.. మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను రచించిన కవి అందెశ్రీని, తెలంగాణ తల్లి విగ్రహ రూపకర్తలు ప్రొఫెసర్ గంగాధర్, రమణారెడ్డిని ప్రభుత్వం తరఫున సన్మానిస్తారు.

### ఇక 9, 10 తరగతి విద్యార్థులకు తెలుగు సబ్జెక్ట్

## తప్పనిసరేం కాదు..

**విద్యాశాఖ ఉత్తర్వులు**

**SSC మినహా మిగతా బోర్డులకు సంబంధించిన పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. ఈ నిబంధనను కేవలం 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలని, 9, 10 తరగతులకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది..**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ కీలక అప్‌డేట్ జారీ చేసింది. ప్రస్తుత (2024-25), వచ్చే విద్యా సంవత్సరం (2025-26) తొమ్మిదవ, పదో తరగతి చదివే విద్యార్థులు



తెలుగును ఒక సబ్జెక్టుగా చదవడంపై మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి వరకు పాఠశాల విద్యార్థులు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చట్టం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు చదవడం లేదు. కేవలం ఐదు సబ్జెక్టులే చదువుతున్నారు. భాషా సబ్జెక్టుల్లో ఆంగ్లం, హిందీ మాత్రమే వీరంతా అభ్యసిస్తున్నారు. ఇతర బోర్డుల్లో తెలుగు మాతృభాష కానివారు కూడా అధిక సంఖ్యలో ఉండటమే ఇందుకు కారణం. దీంతో ఆ సబ్జెక్టులో తప్పనిసరిగా పాస్ కావాలంటే ఇబ్బందులు వస్తాయని భావించిన విద్యాశాఖ 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు అమలును మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 1వ తేదీన క్లాట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు డిసెంబర్ 9న అందుబాటులో రానున్నాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రాలలో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నాయి. కాగా ఆలిండియా స్థాయిలో ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు అవకాశం ఉంటుంది.

### వసతి గృహాల్లో సదుపాయాల కల్పన.. రూ.5వేల కోట్లు కేటాయించాం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్:** నెలలో ఒక రోజు వసతి గృహాలకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎంతో పాటు సభ్యులందరూ వసతి గృహాలను పరిశీలిస్తారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో భట్టి విక్రమార్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. డిసెంబర్ నెల నుంచే హాస్టళ్లలో పర్యటిస్తామని.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఇందుకోసం రూ.5వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. గత పదేళ్లలో డైట్ ఛార్జీలు పెంచలేదని..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే డైట్ ఛార్జీలు పెంచినట్లు భట్టి తెలిపారు.

# ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా..

**ముగియనున్న శక్తికాంతదాస్ పదవీ కాలం**

**గతంలో ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఆరేళ్ల క్రితం ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టారు. తన పదవీ కాలంలో కోవిడ్ కారణంగా దేశంలో తలెత్తిన ద్రవ్యోల్బణం సమస్యను నియంత్రించడంలో..**




ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా నియామకం అయ్యారు. ఆయన పదవీకాలం వచ్చే 3 సంవత్సరాల వరకు ఉంటుంది. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం కూడా డిసెంబర్ 10తో ముగియనుంది. 2022 సంవత్సరంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ సంజయ్ మల్హోత్రాను రిజర్వ్ బ్యాంక్ డైరెక్టర్‌గా కేంద్రం నామినేట్ చేసింది. సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ IAS అధికారి. నవంబర్ 2020లో REC ఛైర్మన్, ఎండీగాఉన్నారు. దీనికి ముందు అతను ఇంధన మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా కూడా పనిచేశారు. సంజయ్ మల్హోత్రా ఐఐటీ కాన్పూర్ నుండి ఇంజనీరింగ్ పట్టా పొందారు. అక్కడ ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ పూర్తి చేశాడు. గత 30 ఏళ్లుగా మల్హోత్రా పవర్, ఫైనాన్స్, టాక్సేషన్, ఐటీ, మైన్స్ వంటి విభాగాల్లో సేవలందించారు. ఇదిలా ఉంటే గతంలో ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఆరేళ్ల క్రితం ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టారు. తన పదవీ కాలంలో కోవిడ్ కారణంగా దేశంలో తలెత్తిన ద్రవ్యోల్బణం సమస్యను నియంత్రించడంలో, ఆ తర్వాత ఆయన విశేషమైన కృషి చేశారు. అటువంటి పరిస్థితిలో అతని పదవీకాలం పొడిగింపు గురించి ఎటువంటి చర్చ జరగలేదు.

### రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ..

## ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్య

**ఇట్స్ అఫీషియల్. బీజేపీ నుంచి రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య నామినేషన్ దాఖలు చేయబోతున్నారు. ఆయన పేరును బీజేపీ హైకమాండ్ ఖరారు చేసింది. ఆర్.కృష్ణయ్య అమరావతిలో రేపు నామినేషన్ దాఖలు చేస్తారు.**

మూడు రాజ్యసభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్య, హరియానా నుంచి రేఖా శర్మ, ఒడిశా నుంచి సుజీత్ కుమార్ పేర్లను ఖరారు చేసింది. బీసీ ఉద్యమ నేత కృష్ణయ్య ఇటీవల వైసీపీకి, రాజ్యసభ స్థానానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ ఆయనకు మరోసారి అవకాశం కల్పించింది. ఇక రాజ్యసభ ఉపఎన్నికల నామినేషన్‌కు తుదిగడువు రేపటితో ముగియనుంది. కూటమి తరపున రేపు ముగ్గురు నేతల నామినేషన్ వేయనున్నారు. అందులో బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్య నామినేషన్ దాఖలు చేస్తారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి విజయవాడ బయల్దేరారు ఆర్.కృష్ణయ్య. రేపు ఉదయం 11 గంటలకు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు నామినేషన్ వేయనున్నారు. అటు కూటమి తరపున మూడో అభ్యర్థి విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. సానా సతీష్‌తో పాటు పలువురి పేర్లు పరిశీలినలో ఉన్నట్టు తెలుస్తోంది. సానా సతీష్ విషయంలో కూటమి పార్టీల ఏకాభిప్రాయ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబును ఆశావహులు కలుస్తుండటం గమనార్హం.

## మరింత ఆలస్యం కానున్న టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు..

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్స్ పోస్టులకు నియామక ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే గ్రూప్ 1, గ్రూప్ 3 పరీక్షలు పూర్తికాగా.. ఈ నెలలో గ్రూప్ 2 పరీక్షలు జరగనున్నాయి. అయితే ఫలితాల కోసం ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న గ్రూప్ 3 అభ్యర్థులకు మాత్రం సుదీర్ఘ నిరీక్షణ తప్పేలా లేదు.. ఎందుకంటే..**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల ఫలితాలు, పోస్టుల భర్తీ ప్రక్రియను అవరోహణ క్రమం నిర్వహించాలని టీజీపీఎస్సీ బోర్డు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తొలుత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ జరిపారు. ఆ తర్వాత గ్రూప్-3 పరీక్షలు నవంబరు 17, 18 తేదీల్లో జరిగాయి. గ్రూప్ 2 పరీక్షలు



డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షల మాదిరిగాకాకుండా ఫలితాలను మాత్రం రివర్స్ విధానంలో విడుదల చేసేందుకు కమిషన్ సిద్ధం అవుతుంది. అంటే తొలుత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, అందులోని పోస్టులన్నీ భర్తీ చేశాక.. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి.. ఆ పోస్టులు కూడా పూర్తిగా భర్తీ చేపట్టాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది. బ్యాక్‌లాక్‌లకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్లు టీజీపీఎస్సీ చెబుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రీలింక్విష్‌మెంట్ విధానం అమల్లో లేనందున, మెరిట్ ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగానే ఉన్నత కేటగిరీ పోస్టుల తరువాత కింది కేటగిరీ పోస్టుల భర్తీ చేపట్టాలని. తద్వారా బ్యాక్‌లాగ్‌ను నివారించవచ్చని కమిషన్ భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరిలోగా వీటి ఫలితాలు ప్రకటించాలని, అనంతరం ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేసి, తుది ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మార్చి నాటికి గ్రూప్ 1 నియామక ప్రక్రియ ముగించి, వెనువెంటనే గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు రానున్నాయి. గ్రూప్ 3లో 1388 పోస్టుల భర్తీ కోసం మూల్యాంకన ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. మొత్తంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి గ్రూప్స్ 1, 2, 3 పోస్టుల నియామకాలన్నీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దళారుల మాయమాటలకు మోసపోవద్దని, ఎవరైనా దళారులు అభ్యర్థులను సంప్రదిస్తే విజిలెన్స్ సెల్ నంబరు 9966700339కు సమాచారం ఇవ్వాలని లేదంటే vigilance@tspsc.gov.in ఈ-మెయిల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్‌నికోలస్ తెలిపారు.

# పేదింటి విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ 2024 మీ కోసమే!

**పేదింటి విద్యా కుసుమాల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ప్రతిబంధకాలుగా నిలవకూడదనే ఉద్ధేశంతో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్కాలర్ షిప్ అందిస్తోంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎవరైనా ఈ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకోవచ్చు..**


చదువుకోవలన్న తపన కలిగిన ఎందరికో పేదరికం అడ్డుగా నిలుస్తోంది. దీంతో ప్రతిభ ఉండి కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉన్నత చదువులు చదవలేకపోతున్న ఎందరో యువత తమ కలలు సాకారం చేసుకునేందుకు తల్లడిల్లిపో తున్నారు. అటువంటి పేద విద్యార్థులకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీం-2024 పేరుతో ఉపకారవేతనాన్ని అందించేందుకు ముందుకు వచ్చింది. అర్హులైన విద్యార్థులు డిసెంబర్ 22, 2024వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. 2021-22, 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో కనీసం 60శాతం మార్కులతో లేదా తత్సమానమైన సీజీపీఏ గ్రేడ్‌తో ఉత్తీర్ణత పొందిన పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమో విద్యాను పూర్తి చేసిన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు




అర్హులు. అలాగే 2024 -25లో ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందిన, పొందాలనుకునే బాల, బాలికలకు జనరల్ స్కాలర్ షిప్‌లు అందించనుంది. మెడిసిన్, ఇంజినీరింగ్, గ్రాడ్యుయేషన్, ఏదైనా విభాగంలో డిప్లొమా చేయాలను కుంటున్నా, గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో వొకేషన్ కోర్సులు, ఐటీఐ చదవాలనుకున్న వారికి ఈ పథకం ద్వారా స్కాలర్‌షిప్ అదించనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఎల్ఐసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. TGPSC వెబ్‌సైట్‌లో అందుబాటులో గ్రూప్ 2 హాల్‌టికెట్లు.. డౌన్‌లోడ్ లింక్ ఇదే తెలంగాణ రాష్ట్రంలో 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు మరో వారంలో జరగనున్న పరీక్షల హాల్ టికెట్లు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే అధికారిక వెబ్‌సైట్‌లోకి తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు టీజీపీఎస్సీ ఐడీ, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గ్రూప్ 2 పరీక్ష డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనుంది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, ఉదయం నిర్వహించే పరీక్షకు 9.30 గంటలు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 గంటల తరువాత అభ్యర్థులెవరినీ పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ ఇ నవీన్ నికోలస్ స్పష్టం చేశారు.

### గీతా పారాయణంలో ప్రథమ బహుమతి
# గెలుచుకున్న శ్యామల

**పామిడి డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ఎద్దులపల్లి గ్రామానికి చెందిన శ్యామల అతి చిన్న వయసులోనే భక్తి మార్గంలో నడుస్తూ గీతా పారాయణం పోటీలు




స్థానిక జిల్లా కేంద్రం లోని టీ టీ డీ కళ్యాణమండపం లో నిర్వహించిన గీతా పారాయణం పోటీలో నిర్వహించారు. ఈ పోటీల లో ఎద్దులపల్లి కి చెందిన శ్యామల అనే విద్యార్థి గీతా పారాయణం లో 6 వ అధ్యాయం లోనీ 47 శ్లోకాలు కంటస్థ పఠిస్తూ ప్రథమ బహుమతి గెలుచుకున్నది ఈ సందర్భంగా తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు .విద్యార్థి తండ్రి శివ లింగయ్య మాట్లాడుతూ మా కూతురు ప్రథమ బహుమతి సాధించడం ఆనందంగా ఉంది అని ఈ గెలుపు వెనకాల పూజ్యులు గురు సేవానంద స్వామి గారి కృషి అలాగే సుగుణతరెడ్డి కృషి వల్లే ఇది సాధ్యం అయింది అని తెలిపారు.

### ఘనంగా రాజ్ సంపత్
# జయంతి వేడుకలు


**హిందూపురం డిసెంబర్ 09సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని సద్భవన్ సర్కిల్ వద్ద సోమవారం ఎన్ ఎస్ యు ఐ నేషనల్ సెక్రటరీ స్వర్గీయ రాజ్ సంపత్ 31జన్మదిన వేడుకలను రాజ్ సంపత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాజ్ సంపత్ మిత్ర బృందం మాట్లాడుతూ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి విద్యార్థి సంఘం జాతీయ నాయకుడిగా, న్యాయవాదిగా ఎదిగిన రాజ్ సంపత్ ఇటీవల దారుణ హత్యకు గురికావడం చాలా బాధాకరమంటూ రాజ్ సంపత్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావుటూరిశేషు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామాంజినేయులు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ,ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి,ఎమ్ యస్ యప్ రవికుమార్, అడ్వకేట్ రాఖీ బ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం, మూర్తి, దాదు, కిరణ్,లోకేష్,భాష, అబుబకర్, తదితర నాయకులు రాజు, సంపత్ అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ
# 78వ జన్మదిన వేడుకలు

**హొళగుంద డిసెంబర్ 09 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమానుల్లా ఆధ్వర్యంలో



ఇండియా కూటమి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వర్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చిప్పగిరి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సోనియా గాంధీ అని,ఆమె ప్రధాన మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప నాయకురాలని, ఏ పదవి కాంక్ష లేని త్యాగ మూర్తిగా చరిత్రలో నిలిచిపోతారని ఆ భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు మెండుగా ప్రసాదించాలని, భారతదేశానికి సంక్షేమ అభివృద్ధి పాలనకై ఆమె తగు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, కరెంటు గోవిందు, వరకుమార్, తిమ్మప్ప, నవీన్, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, గిరి, వీరాంజనేయులు, రాజేష్, కురుకుంద రాజు, పక్కీరప్ప మరియు మంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ హైందవ శంకరావం బహిరంగ సభకు
# భారీత్తిన తరలి రావాలి

**దేవరపల్లి డిసెంబర్09 సూర్య న్యూస్** మండలం లో యర్నగూడెం గ్రామంలో సాయిబాబు గుడి వద్ద విశ్వ హిందూ పరిషత్ హైందవ శంఖారావం మండల హిందూ సమ్మేళన




ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మరియు కొవ్వూరు ఖండ సంఘ సంచాలక్ శ్రీ దోర్బల ప్రభాకర్ శర్మ విచ్చేసి 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో నిర్వహించే విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం సభ జయప్రదం చేయాలని కోరారు. మరియు దేవాలయ ట్రెస్ట్ బోర్డులో రాజకీయ పార్టీలతో ప్రమేయం లేని హిందూ దైవ భక్తులు మాత్రమే ఉండాలి అని కోరినారు. మరియు ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు మరియు మండల కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ లు అందరూ సనాతన ధర్మం పాటించాలని కోరినారు. మరియు మండలం నుండి భారీ సంఖ్యలో విజయవాడ హైందవ శంఖారావం బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారని కోరినారు. ఈ కార్యక్రమంలో గోలింగా చారి బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి, దేవరపల్లి మండలం బిజెపి అధ్యక్షులు కోల రామకృష్ణ , గన్న బత్తుల కృష్ణ, బొట్టు రామకృష్ణ, సతీష్, పోతుల కాశి విశ్వనాథ, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్యాత్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**గుంతకల్లు డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** సోనియా గాంధీ 77వ జన్మదినం పురస్కరించు కోని కాంగ్రెస్ పట్టణ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ సోనియా గాంధీ 2004 లో ప్రధానమంత్రి పదవి చేపట్టి అధికారం వున్న ప్రధాన మంత్రి పదవి కాదు నాకు దేశం ముఖ్యం అని ప్రధాన మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్పనాయకురాలు సోనియా గాంధీ 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తో కలిసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన వీరవనిత సోనియా గాంధీ అని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తగరం రామాంజినేయులు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు పి.లక్ష్మి నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు బి.రామచంద్ర, మైనార్టీ నాయకులు షేక్ యూసుఫ్, ఎస్ ఎస్.సి సెల్ నాయకులు దాసరి రవికుమార్, రైతు సంఘం నాయకులు కమాన్ తిమ్మారెడ్డి, మండల నాయకులు శ్రీనివాసులు, లక్ష్మన్న ,మహిళా నాయ కురాళ్లు దీప్తి,తులసి, కమల,లత తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య అవసరం

**విద్యతోనే బంగారు భవిష్యత్తు..టిడిపి జిల్లా నాయకులు కొత్తపల్లి**


**చర్ల డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని అటువంటి విద్య అందిస్తున్న కొమరం భీం విద్యార్థి నిలయం పలువురికి ఆదర్శప్రాయమని



జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు అన్నారు. రామాంజనేయులు- శ్రీదేవి దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు రూ. 10 వేల విలువ చేసే నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, రూ. 5 వేల విలువ చేసే క్వింటా బియ్యం తో పాటు ఆదివారం రాత్రి విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కొత్తపల్లి మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో విద్య అభ్యసించినపుడే ఉన్నత స్దితికి చేరుకుంటారని అన్నారు. విద్యతో బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రతి విద్యార్థి దీనిని గమనించి తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనవసర మయిన విషయాలపై దృష్టి సారించకుండా చదువుతో పాటు క్రమశిక్షణతో మెలుగుతున్న వనవాసీ విద్యార్థులు తనను ఎంతో ఆకట్టుకున్నారన్నారు. ఇప్పటికే ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ పలువురిని ఆకట్టుకున్న విషయాన్ని గుర్తుచేసారు. ఇదే క్రమశిక్షణను కొనసాగింది జీవితంలో ఉన్నత స్దితికి చేరుకొని తల్లితండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న నిలయ ప్రముఖ్ దంపతులు గొంది శోభన్ బాబు, గొంది ప్రసన్న దంపులతో పాటు నిలయ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు, ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్ పాల్గొన్నారు.

### అయ్యప్ప భక్తులకు అన్నదాన సేవకు
# లక్ష రూపాయలు విరాళం

**హిందూపురండిసెంబర్ 09సూర్య న్యూస్ :** స్థానిక బెంగళూరు రోడ్లో వెలిసియున్న అయ్యప్ప స్వామి ఆలయం అన్నదాన భవనం నందు 48 రోజులపాటు జరుగుతున్న మాల ధారణ అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం కు శాసనసభ్యులు నందమూరి



బాలకృష్ణ గారు లక్ష రూపాయలు సోమవారం అయ్యప్ప స్వామి అన్నదాన భవన్ నందు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర చేతులు మీదుగా అయ్యప్పస్వామి అన్నదానం కమిటీ అధ్యక్షుడు రమేష్ కుమార్ కు అందచేశారు. ఈ సందర్భంగా బాలయ్య పి ఏ డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం శ్రేష్టమైనదని అందులోనూ దీక్షబూని 48 రోజులపాటు కఠిన నియమాలతో ఆధ్యాత్మిక దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు మధ్యాహ్నం బిక్ష భోజనం అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు . అన్నదానం కోసం లక్ష రూపాయలు అందించిన బాలయ్య బాబు సేవలను కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భేవనహళ్లి ఆనంద్, కౌన్సిలర్ ఆయూబ్, నాయకులు దుర్గ నవీన్, వేంకటేశ్వర రెడ్డి ,యుగంధర్, రాము, కమిటీ సభ్యులు శ్రీకాంత్ గురు స్వామి,రవి, ఠాగూర్, శ్రీకాంత్, ఆటో సంజీవ, నరసింహులు, కొండయ్య, నారాయణప్ప, అర్చకులు పవన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

**కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్ 09సూర్య న్యూస్ :** రక్తదానం మరొకరికి ప్రాణదానమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని కడప డిసిసిలో సోమవారం ఏర్పాటుచేసిన



రక్తదాన శిబిరాన్ని ఆయన పులివెందుల మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియమ్మ పుట్టినరోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆమె పది కాలాలపాటు చల్లగా ఉండాలని శేష జీవితం సుఖవంతంగా సాగిపోవాలని వారు కోరారు.

### అకాల వర్షాల కారణంగా నష్టపోయిన
# మినుము శనగ రైతులను ఆదుకుంటాం

**వేంపల్లె టీడీపీ మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి**

**వేంపల్లె డిసెంబర్09 సూర్య న్యూస్** మండలంలో పలు గ్రామాల్లో టిడిపి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథ రెడ్డి, అగ్రికల్చర్ ఏడి, ప్రభాకర్ రెడ్డి, తదితర వ్యవసాయ



అధికారులతో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తల తో కలిసి సోమవారం పర్యటించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ పాత ఇన్సూరెన్స్ విధానంలో లోప భూయిష్ఠంగా ఉన్న తప్పులను సరిదిద్దుతాం.రైతులకు ఇన్సూరెన్స్ కట్టుకునేందుకు ఇబ్బందులు లేకుండా తొలిగిస్తాం. స్థానిక రైతులతో మాట్లాడుతూ పంట నష్టపరిహారంను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎం చంద్రబాబు కి నివేదిక ఇచ్చి పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి , ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ దినోత్సవం

**రాయదుర్గం డిసెంబర్09 సూర్య న్యూస్** పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యల కోసం అహర్నిశములు పనిచేస్తున్న రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ దినోత్సవం



వైభవంగా జరుపుకున్నారు. సోమవారం రాయదుర్గం డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీ జిల్లా కన్వీనర్ ఎం యూనోస్ మహమ్మద్ అహ్మద్, మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేపడుతూ ప్రజాసంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేయడానికి వెనకాడమని పేర్కొన్నారు. ఆర్ సి కమ్యూనిస్టు పార్టీని కడపలో స్థాపించారు, రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మండల కార్యదర్శి రాజు విబి నాగేష్ టి. గణేష్ తిప్పమ్మ నవీన్ వెంకటేష్ రామాంజనేయులు పి నాగరాజు కే రామాంజనేయులు కే కిష్టప్ప ప్రకాష్ జీవన్ ఎం కమ్రాజు ఈ కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

# సినీ రంగంలో అడుగుపెట్టిన గ్రామీణ వాసి తోక వెంకటేష్

**కొత్త సినిమా నిర్మాణం కోసం ఇప్పటికే చిత్ర దర్శకులు తదితర యూనిట్ సభ్యులతో కలిసి చిత్రపు లొకేషన్స్ ను పరిశీ లించిన తోక వెంకటేష్**







**హొళగుంద డిసెంబర్ 09 సూర్య న్యూస్:** గ్రామీణ వాసిగా ఉంటూ సినిమా పై ఉన్న ఆసక్తితో నూతన చిత్రాన్ని నిర్మించబోతున్న తోక వెంకటేష్ కొత్త చిత్రానికి కావలసిన సిబ్బంది సినిమా సెట్టింగ్స్ లొకేషన్స్ లను హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోను సైతం సందర్శించి సినిమా లొకేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తోక వెంకటేష్ నిర్మాతగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర పిక్చర్ బ్యానర్స్ ద్వారా మొట్టమొదటిసారిగా నిర్మించబోతున్న నూతన చిత్రానికి ఇప్పటికే హైదరాబాద్లోని బి రామానాయుడు స్టూడియోను అలాగే అన్నపూర్ణ స్టూడియోను చిత్ర దర్శకులు అజయ్ సూర్య సూచన మేరకు చిత్ర యూనిట్ తో కలిసి తెలంగాణ సంగీత దర్శకులను అలాగే మ్యూజిక్ స్టూడియో ను సందర్శించి వివిధ మ్యూజిక్ ఆయన పరిశీలించారు త్వరలోనే చిత్రానికి సంబంధించిన ఆడియో వీడియో మిక్సింగ్ యూనిట్లు కూడా సందర్శించి చిత్ర నిర్మాణం పై అన్నపూర్ణ స్టూడియోలోని సినిమా ప్రముఖులను కలిసి చర్చించినట్లు తెలిపారు. అంతేకాకుండా సినిమా హీరోగా వైజాగ్ కు సంబంధించిన గౌరీ నాయుడు ఖరారు కాగా నటీమని మరియు విలన్ కమెడియన్ తదితర సహాయ నటులకై హైదరాబాదులో సెలక్షన్లో జరుగుతున్నాయని త్వరలోనే సినిమా పేరు నటుల వివరాలు వెల్లడించనున్నట్లు చిత్ర దర్శకుడు అజయ్ సూర్య నిర్మాత తోక వెంకటేష్ తెలిపారు.

సూర్య
మంగళవారం 10 డిసెంబర్, 2024

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రవితేజ

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు బోసు బొమ్మ సెంటర్ హాన్షు ఆర్థో కేర్ హాస్పటల్లో తిరువూరు మధిర రోడ్డు కు చెందిన చాట్ల



శాంతమ్మ తొంటి విరిగిపోయి చికిత్స పొందుతుంది ఆమెకు సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ మూడు ప్యాకెట్లు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ని ఫోన్లో సంప్రదించారు. వెంటనే స్పందించిన ప్రసాద్ గ్రూపు సభ్యులైన నాటకరాని రవితేజ (రెడ్డిగూడెం గ్రామం) కి తెలపగా వెంటనే హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఉపాధ్యక్షులు 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, గ్రూప్ సభ్యులు (సమైక్య ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్) సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ మూడు దుర్గారావు తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్ జర్నలిస్టులు ఎం. రాంబాబు జొన్నలగడ్డ సురేష్ ఎం. నరేష్,ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన రవితేజ కి శాంతమ్మ కుటుంబ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## హొరాహొరీలో కొనసాగుతున్న
# బీవీ టోర్నమెంట్

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** ఎమ్మిగనూరు నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న



మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ హొరాహొరీగా కొనసాగుతుంది. సోమవారం జరిగిన హైటెక్ లెవెన్ వర్సెస్ ఎంసీ లెవెన్ జట్లు తలపడ్డాయి. ఇందులో హైటెక్ లెవెన్ జట్టు గెలుపొందింది. హైటెక్ లెవెన్ జట్టు క్రీడాకారుడు 15 బంతుల్లో 39 పరుగులు చేశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్ గట్టు అల్తాఫ్ బాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు రంగస్వామి గౌడ్, సురేష్ చౌదరి, టీడీపీ నాయకులు మన్సూర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ
# జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ డిసెంబర్ 09 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మండల యువజన కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కేక్‌ను కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజునే తెలంగాణ ప్రకటన వచ్చిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని నేతలు పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,తిరుమల చంద్రా రెడ్డి,మండ నాగరాజు,తమ్మిశెట్టి వెంకటపతి,చెరుకుపల్లి నర్సయ్య,మధుకర్ రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భాజపా పార్టీలో చేరిన పలువురు నాయకులు

**గోరంట్ల డిసెంబర్ 09 సూర్య న్యూస్** మండలానికి చెందిన పలువురు నాయకులు సోమవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ



కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ గారి ఆధ్వర్యంలో పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం ఖాజా పురం గ్రామస్తులైన గొల్ల కిష్టప్ప, కృష్ణమ్మ,గంగా రత్నమ్మ, కిరణ్, శ్రీకృష్ణప్ప గోరంట్ల పట్టణానికి చెందిన వి నారాయణస్వామి, షేక్ ఖయ్యూం షేక్ మహ్మద్ లు బిజెపి పార్టీలో చేరారు. వారిని జిల్లా అధ్యక్షులు శ్రీ జి యం శేఖర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు,బోయ లక్ష్మీనారాయణ, భజంత్రీశంకర్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, ఒడిసి మండలం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ చలో ఢిల్లీ విజయవంతం చేయండి : ఎడవల్లి కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** హలో బీసీ చలో ఢిల్లీ విజయవంతం చేయాలనీ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణ



పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటా సాధన, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ ల సాధన, బీసీ విద్యార్థులకు 100% ఫీజు రియంబర్స్ మెంట్ సాధన, కులగణన చేపట్టాలని, బీసీలకు దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలనే డిమాండ్ తో ఈ నెల ఢిల్లీలో జరగనున్న సభకు అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ప్రతినిధులు హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

### గాలి మరల ఏర్పాటు విషయంలో రైతులకు అండగా గాలి మరల కంపెనీ పరిహారాన్ని చెల్లించాలి

### రైతుల భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలి - ఆలూరు తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ

**హొలగుంద డిసెంబర్ 09 సూర్య న్యూస్:** మండలంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం అమనుల్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నేతలు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆలూరు తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ ఎమ్మార్పీఎస్ నాయకులు పి.వెంకటేష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.







అనంతరం రెవెన్యూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన ధ్వనులను వినిపిస్తూ తహసిల్దారు సతీష్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలోని చిన్నహేట పెద్దహేట్ట ఎల్లార్తి తదితర గ్రామాలలో గాలి మరల కంపెనీదారులు రైతుల భూములను కేవలం 10 లక్షల రూపాయలకు తీసుకుంటూ రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరు వస్తున్నాయని, అలాంటి వాటిని రెవెన్యూ అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను అందివ్వరాదని ఆయన తహసిల్దార్ సతీష్ కు డిమాండ్ చేశారు. రైతులకు కనీసం పరిహారంగా 30 లక్షల రూపాయలు ఎకరాకు ఇస్తేనే వారికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను అధికారులు అందివ్వాలని, లేకపోతే అలాంటి వారిపై చర్యలు చేపట్టాలని సూచించారు.

**పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి:-** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ప్రస్తుతం మాత్రం విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలుపరుస్తూ పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో సన్న చిన్న కారు రైతుల సమస్యలపై ఎప్పటినుండో తాము పరిష్కారం చేయాలని ఎన్నోసార్లు కోరామని, అయితే రెవెన్యూ కార్యాలయంలో మాత్రం రైతుల సమస్యలైన మిగులు భూములు ,వన్ బి, అడంగల్ ,ముటేషన్ తదితర సమస్యలు రోజురోజుకు తిరుగుతున్నాయని వాటిని సదరుఅధికారులు వెంటనే పరిష్కారం చేసి రైతుల పక్షాన ఉండాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగదహళ్లి రామాంజనేయులు, పామన్న మంగయ్య, వీరేష్, వినోద్, తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టిన శ్రీ చైతన్య స్కూల్ పైన మరియు ప్రిన్సిపల్ పై
# కఠిన చర్యలు తీసుకోవాలి :ఎస్ఎఫ్ఐ

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పై కలెక్టర్ లక్ష్మీషా కి ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ



నాయకులు పెనుగంచిప్రోలు గ్రామంలో సోమవారం పెనుగంచప్రోలు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు తొమ్మిదవ తరగతి చదువుతున్నా విద్యార్థుల పై చెక్క కర్రతో విపరీతంగా కొట్టడంతో జి.ఉమారాణి అనే విద్యార్థిని నరాలపై బలంగా తగలడంతో కుప్పకూలి పడిపోగా దగ్గరలో ఉన్న హాస్పిటల్ కీ తీసుకెళ్ళి వైద్య అందించారని మరియు జరిగిన ఘటనపై తల్లిదండ్రులు ప్రశ్నించిన సందర్భంలో ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. గతంలో కుడా ఇలాంటి ఘటనలు పాఠశాలలో అనేకం జరిగాయనీ విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారని అన్నారు. పాఠశాలలో ఇంత జరిగిన ఎం.ఈ.ఓ డివైఈఓ ఇప్పటివరకు స్పందించలేదనీ అన్నారు. డి.ఈ.ఓ మరియు విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ ఘటనపై విచారణ జరిపి శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## శ్రీశైలంలో యువతి ప్రాణాలు
# కాపాడిన పోలీసులు

**శ్రీశైలం డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ జి. ప్రసాదరావు తెలిపిన వివరాల మేరకు శ్రీశైలం శిఖరం సమీపంలో ఆదివారం సాయంత్రం



గుంటూరు జిల్లా తెనాలి మండలము కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రివెన్నెల(24) ప్రాణాపాయ పరిస్థితుల్లో నుండి యువతని ప్రాణాలతో కాపాడినట్లు వివరించారు. యువతి కుటుంబంలో వారి అమ్మకు ఆరోగ్యం బాగా లేనందున లోన్ యాప్స్ ద్వారా రూ.15,000 లోను తీసుకున్నదని యువతి తెలిపినట్లు తెలిపారు. అనంతరం తీసుకున్న మొత్తానికి ఐదు రెట్లు ఎక్కువ మొత్తం సొమ్ము చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని చెల్లించకపోతే లోన్ యాప్స్ వారు యువతీ వ్యక్తిగత ఫొటోస్,వీడియోస్ ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం వలన ఆ వేధింపులను తాళలేక చనిపోవాలని ఉద్దేశంతో శ్రీశైలం వచ్చినట్లు తెలిపింది అన్నారు. శ్రీశైలం సమీపంలోని శిఖరం దగ్గరలోని 20 అడుగుల ఎత్తు గల అటవీ పెన్సింగ్ గోడ నుండి కిందకు దూకిందని విషయాన్ని తెలుసుకొని వెళ్లి రాత్రి అడవిలో గాలింపు చేపట్టిన ఆచూకీ తెలియలేదు అన్నారు. తిరిగి మరల సోమవారం ఎక్కువ జామున యువతి కోసం అడవిలో గాలింపు చేపట్టి యువతని అడవి నుండి బయటకు తెచ్చి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశా మన్నారు. దెబ్బలతో ఉన్న యువతని శ్రీశైల దేవస్థానం ఆసుపత్రి నందు చికిత్స ఇప్పించి క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. లోన్ యాప్స్ మరియు సైబర్ నేరాల దృష్ట్యా పలు జాగ్రత్తలు వహించి అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

# ఆదానిని వెంటనే అరెస్ట్ చేయాలి-సిపిఐ

**రాయదుర్గం డిసెంబర్ 09 సూర్యన్యూస్ :** ప్రముఖ ఆదానిని వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఐ సహాయ కార్యదర్శి కొట్రస్ పేర్కొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి



గృహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు, కార్యదర్శి కోట్రెష్ మాట్లాడుతూ, విద్యుత్ ఒప్పందాల్లో 4 రాష్ట్రాలకు 2,100 కోట్లు అదాని ఇచ్చిన లంచాలో మన రాష్ట్రానికి గత ప్రభుత్వ హయాంలో 1750 కోట్లు అవినీతిపై విచారణ చేయాలన్నారు. అదానీ గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాలు క్రోని క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వం పాత్ర పై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. మణిపూర్ లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటు చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం పిఎఫ్ఎస్ పిఎ ను ఉపసంహరించాలిని అధిక ధరలను అరికట్టాలని నిరుద్యోగ సమస్యలను రూపుమాపీ ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని జిడిపి తగ్గిపోవడం పై దేశంలో ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొందన్నారు, దాదాపు 2100 కోట్లు మన దేశంలోని నాలుగు రాష్ట్రాలలో అదాని లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇందులో అత్యధికంగా 1750 కోట్లు మన రాష్ట్రంలోనే గత ప్రభుత్వం హయాంలో ముడుపులుగా మూట జేప్పినట్లు తెలుస్తుందన్నారు, రాష్ట్రంలో అవినీతి కుంభకోణం పై సమగ్ర విచారణ జరపాలని, గత రాష్ట్ర ప్రభుత్వం ఆదని ఒప్పందాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి అదానిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ అవినీతి లో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి దుర్గన్న భారత జాతీయ మహిళా సమాఖ్య తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు నాగరాజు నాయకులు వన్నూరుస్వామి జమ్మన్న పెద్ద బాలయ్య శంకర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ స్వామి అయ్యప్ప 45వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో
# పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల టౌన్ డిసెంబర్ 09 సూర్య న్యూస్** శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజము వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 45వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర



కార్యదర్శి రామచంద్రరావు పాల్గొని ప్రత్యేక పూజలు ( ఆయుధ పూజ ,మూలవిరాట్ కు పుష్పాభిషేకం ) నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారి మేళం కేరళ బృందం చే గురు స్వాముల ఆధ్వర్యంలో కళశ యాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వామి పి లక్ష్మయ్య , పసుపులేటి జనార్ధన్ , బోయ రామకృష్ణ , శేగు నాగరాజు , కామిని మల్లికార్జున , మిద్దె హుస్సేన్ ,అర్చకులు గోపీనాథ్ స్వామి , గోవిందు నాయుడు ,శ్రీరామ్ మూర్తి , నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీను

**మహబూబాబాద్ డిసెంబర్ 09సూర్య న్యూస్:** బయ్యారం స్థానిక వేజెల్ల సైదులు రావు భవనంలో వెంకన్న అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రాల పునర్విభజన చట్టంలో 32 వేల కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని స్పష్టంగా ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అయినా నేటికీ బయ్యార ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నికైనటువంటి ప్రజా ప్రతినిధులు కూడా పరిశ్రమ ఏర్పాటు కు ప్రయత్నం చేయకుండా కేవలం సర్వేలు కమిటీల పేరుతో రాజకీయ స్వార్థం కోసం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. పరిశ్రమ ఏర్పాటులో గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ని





విమర్శించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైనా పరిశ్రమ ఏర్పాటు పై నోరు మెదపడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని ఆకాంక్షలు గుర్తించి పరిశ్రమను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సీతారామ ఎత్తుపోతల పథకం కూడా బయ్యారం ప్రజలకు అందనీ ద్రాక్ష గానే మిగిలి పోయిందని పాత డిజైన్ ప్రకారం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని కోరారు. ఎన్నికలు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని యెడల సిపిఎం,అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాండా రాజన్న,మండల కార్యదర్శి నంబూరి మధు,బల్లెం ఆనందరావు,విజయ,అంగిరేకుల నాగేశ్వరావు,వల్లాల వెంకన్న,చంటి,తిరుపతి రావు, యాకూబ్, పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ కి అందని

# పి.ఎఫ్ మరియు ఈ.యస్.ఐ

**ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్**

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 09సూర్య న్యూస్ :** మచిలీపట్నం లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో శానిటేషన్ డిపార్ట్మెంట్లో గత 15 సం౹౹ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు 40 నెలలుగా పి.ఎఫ్, ఈ.యస్.ఐ డబ్బులు కట్టకుండా ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్లు పెద కార్మికులను మోసం చేస్తున్నారు. మొత్తం 106 మంది శానిటేషన్ వర్కర్స్ మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్నారు.ఒక్కొక్క వర్కర్ కు ప్రతి నెలకు రూ.3440/- లు కట్టవలసి ఉంది, ఇది ఇలా ఉండగా ఒక్కొక్క కార్మికుడికి 40నెలలుగా కట్టవలసిన పి ఎఫ్, ఈ యస్ ఐ డబ్బులు రూ.1,30600/-కానీ కాంట్రాక్టర్లు ఒక్కొక్క కార్మికులకు రూ.18000/- చొప్పున కట్టి దొంగ లెక్కలు కట్టి మొత్తం కట్టేసామని చెప్పడం జరుగుతుంది. దీన్ని బట్టి ఫస్ట్ అబ్జెక్ట్ ఏజెన్సీ వారు పెద కార్మికుల కు రావల్సిన డబ్బులు ఎంతవరకు మోసం చేస్తున్నారు.ఈ విషయం పై అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోలేదు. వారికి యాజమాన్యం నుండి ఎటువంటి స్పందన లేని కారణంగా ఈ నెల 17 నుండి సమ్మెకు దిగుతాము అని మచిలీపట్నం గవర్నమెంట్ జనరల్ సూపర్నిడెంట్ కి కలెక్టర్ కి సమ్మె వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓ.ఎల్.రావు బి.కోటేశ్వరరావు జె.లక్ష్మి జి.దుర్గా వరప్రసాద్, ఎం.ఫణీంద్ర, పి.సుధీర్ కుమార్ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



### రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3,580 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను

# విడుదల చేయాలి

**పీజీ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలి**

**దేవనకొండ డిసెంబర్ 09సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు 3,580 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమ వారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేవనకొండ తహసీల్దార్ కార్యా లయం ముందు ధర్నా నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ బకాయిలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కళాశాలకు ఫీజులు చెల్లించలేక, పై చదువుల కోసం కావాల్సిన సర్టిఫికెట్స్ కోసం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో రావలసిన ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం పీజీ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శాపంగా జీవో నెంబర్.77 ను విద్యార్థులపై రుద్ది, పీజీ చదువుతున్న విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ సౌకర్యం లేకుండా చేసి,ఉన్నత విద్యకు ఆటంకం కలిగించారని తెలిపారు. కావున తక్షణమే ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్.77 ను రద్దు చేసి, పెండింగ్ లో ఉన్న 3,580 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థులు పైచదువులకు,ఉన్నత విద్యను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవితేజ,జవీద్, నరేష్,అజీమ్,శేఖర్,రఫీ,సంతోష్, తేజ తదితరులు పాల్గొన్నారు.




### ఇకపై అడ్డదారి అంగవైకల్యం

# ధ్రువపత్రాలకు కటకటాలే..

**రాష్ట్రంలోని అన్ని జిల్లాల DCHS లకు ప్రభుత్వం హెచ్చరిక**

**అడ్డదారులు తొక్కితే నేరుగా ఇంటికే...!**



OFFICE OF THE DIRECTOR, DIRECTORATE OF SECONDARY HEALTH, AP

Cir.No. DSH-11/167/2024-GENL ESST-APVVP: Date:07/12/2024

Sub:-DSH- SADAREM- Issue of fake certificates – Certain instructions issued – Reg.

Ref:- 1. Several complaints regarding issue of fake SADAREM certificates. 2.GO Ms No. GA(Servies.C) Dept. dt. 04.01.1999.

<<<>>>

Several complaints are being received against doctors and other employees for issuing fake SADAREM certificates to the applicants who have no disability or increasing the percentage of disability in SADAREM certificates so as to enable the in eligible persons to get undue advantages causing financial burden to state exchequer(in the form of pensions to PWDs) and loss of opportunities such as employment, education etc., to the eligible Persons with Disabilities (PWD).

These activities come under misconduct of cheating, criminal breach of trust, lack of integrity, devotion to duty and unbecoming of Government servant ultimately amounts to bribery, corruption and moral turpitude which is gross violation of AP(CS)Conduct Rules 1964. Government vide reference 2nd cited issued strict instructions that, penalty of dismissal from service is to be imposed in proven cases of cheating, bribery, corruption, forgery, misappropriation, bigamy and moral turpitude.

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** అంగవైకల్యం లేని దరఖాస్తు దారులకు నకిలీ సదరం సర్టిఫికెట్లు జారిచేస్తున్నారని సర్టిఫికేట్లలో వైకల్యం శాతాన్ని పెంచుతున్నట్లు వైద్యులు మరియు ఇతర ఉద్యోగులపై అనేక పిర్యాదులు ప్రభుత్వానికి అందు తున్నాయని, తద్వారా అర్హులైన వ్యక్తు లకు ప్రభుత్వ సాయం అందకపోగా అర్హత లేని వ్యక్తుల వలన రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆర్థిక భారం కలుగుతున్నదని మెడికల్ డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ విషయమై రాష్ట్రం లోని అన్ని జిల్లాల డి సి హెచ్ యస్ లకు ప్రభుత్వ సర్క్యులర్ జారీ చేసారు.ఈ సర్క్యులర్ యొక్క సారంశం అర్హత కలిగిన వ్యక్తులకు వైకల్య శాతాన్ని తగ్గించి అనర్హత కలిగిన వ్యక్తులకు వైకల్య శాతాన్ని పెంచినట్లుగా ఆదారాలు కల్పిస్తే వారిపై మోసం నేరపూరిత కుట్ర, విశ్వాస ఉల్లంఘన చిత్తశుద్ధి లేకపోవడం విధి పట్ల అంకిత భావం లేకపోవడం మరియు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి అనాలోచితంగా వ్యవహరించడం వంటివి చివరికి లంచం అవినీతి మరియు నైతిక గందరగోళానికి దారితీస్తాయి కనుక అట్టివారిపై %ూూ (జూ%) ప్రవర్తనా నియమావళి 1964 యొక్క స్థూల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి రుజువైన కేసులలో సర్వీసు నుండి తొలగింపు మరియు జరిమానా విధించబడుతుంది అని హెచ్చరించారు.పై పరిస్థితుల దృష్యా సదరం సర్టిఫికెట్లు జారిలో వైద్యులతో సహా అధికారులు అందరు వైకల్య ధృవీకరణ పత్రాలను ప్రాసెస్ చేయడంలో జాగ్రత్తగా మరియు అప్రమత్తంగా ఉండాలని తెలియజేసారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాల డి సి హెచ్ యస్ లు సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసారు.

# 250 కిలోల పిడిఎస్ రైస్ పట్టివేత

**హొళగుంద డిసెంబర్ 09 సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీలో సోమవారం వేరువేరుగా ఐదు బస్తాలలో దాచి ఉంచిన 250 కిలోల పిడిఎస్ రైస్ ను స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై బాల నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీలో నివాసం ఉన్న షేక్ అల్లా బకాష్ (బక్షి) అక్రమంగా పిడిఎస్ రైస్ దాచి ఉంచారని వచ్చిన సమాచారం మేరకు ఆయన ఇంట్లో దాచి ఉంచిన పిడిఎస్ రేషన్ స్వాధీన పరుచుకొని ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా ముగిసిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు

**నంద్యాల డిసెంబర్ 09సూర్య న్యూస్** భగవద్గీత సకల శాస్త్రముల సారాంశమని, మానవుడు మాధవుడుగా తనను తాను సముద్ధరించుటకు ఉపకరించే గ్రంధరాజము భగవద్గీత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పద్మావతీ నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 1000-00, 750-00, 500-00 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, రామాయణ సంగ్రహం పుస్తకాలను బహూకరించారు. 6-7 తరగతులలో బి.సుస్మిత -ప్రథమ, ఎస్ చతురశ్రీ- ద్వితీయ, ఎన్.హనీష- తృతీయ 8-9 తరగతుల విభాగంలో యం.సూర్య ధరణి – ప్రథమ, బి. తరుణ్- ద్వితీయ, యం.షణ్ముఖేశ్వరి- తృతీయ విజేతలుగా నిలిచారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు శ్రీకృష్ణ మందిర కమిటీ భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ పోటీలకు యం.పార్వతి, డాక్టర్ ఎస్.దేవి దయానంద సింగ్, జి భానోజీ రావు, కె.శిరీష, యం. సంగీత, అపర్ణ దీపిక పుష్పలత, యం.సత్యా రెడ్డి న్యాయం నేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పార్థసారధి కృష్ణ, విజయ చంద్రుడు, వెంకటేశ్వర్లు, పృథ్వీరాజ్ యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, శివశంకర్ యాదవ్, అరుణమ్మ,లక్ష్మీదేవి, వెంకటమ్మ, శ్రీకృష్ణ భగవాన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





### ట్రాక్టర్ ను స్కూటీతో ఢీకొని...

# తల్లి కూతుళ్లు మృతి

**గోపాలపురం డిసెంబర్ 09 సూర్య న్యూస్:** మండలంలోని దొండపూడి రోడ్డు శివారులో స్కూటీపై వెళుతున్న తల్లి కూతుళ్లు ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.





ఆదివారం మండలం లోని దొండపూడి నుండి కుంక్కాల వైపు స్కూటీ మీద వెళ్తున్న ఇద్దరు మహిళలు కురసాని కాంతమ్మ 45 గ్రామం బక్క బండార్ల గూడెం అమ్మ,కవలం గన్నమ్మ 75 బక్కబండార్ల గూడెం పోలవరం మండలం, దొండపూడి గ్రామం చివారు కుంకాల రోడ్డులో స్కూటీపై వెళ్తు అదే రోడ్లో వెళ్తున్న ముందు ట్రాక్టర్ ను క్రాస్ చేసి తన మార్గం లో కుంకాల వైపు వెళ్తుండగా అసమయంలో ఎదురుగా వస్తున్న ఇంకొక ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం గా నడిపి ఢీకొట్టగా ఇద్దరు ట్రాక్టర్లో పడిపోయి, రోడ్ మీద పడడంతో తలకి బలమైన గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్న ప్రజలు అటువైపు వెళుతున్న ఆటోలో ఎక్కించి ఎల్ ఎన్ డి పేట గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడికి పోలవరం 108 అంబులెన్స్ రాగా అక్కడనుండి రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకు వెళ్ళగా కురసాని కాంతమ్మ మృతి చెందారు. గాయాలు తో ఉన్న రెండవ ఆమె కాంతమ్మ తల్లి కవలం గన్నమ్మ ను ప్రైవేట్ హాస్పటల్ కి తీసుకుని వెళ్లి మెరుగైనవైద్యం కోసం రాజముండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ నుండి అంబులెన్సు లో గన్నమ్మ ను తీసుకొని వెళుతుండగా ఆమె మార్గమధ్యలో మృతి చెందినది. మృతులను రాజమండ్రి గవర్నమెంట్ హాస్పటల్లో ఉన్నారు. ఈ ప్రమాదం లో మృతి చెందిన గనమ్మ కొడుకు, కాంతమ్మ తమ్ముడు, సవలం గంగరాజు, ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి గోపాలపురం %ంఱ% కి. సతీషకుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు పాత్రికేయులకు తెలిపారు.

### సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ

**హిందూపురం డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుయం.యచ్.ఇనయతుల్లా , హిందూపురం అసెంబ్లీ కోఆర్డినే టర్ యం.ఇ. కిపాయతుల్లా ఆధ్వర్యంలో సేవామందిర్ లోని అంద విద్యార్థులకు సోమవారం పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇనయతుల్లా మాట్లాడుతూ తమ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన వేడుకలు అంద విద్యార్థుల నడుమ జరుపుకొని పండ్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు వికలాంగత్వం ఉందని మధన పడకుండా ఏకగ్రతతో చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కిఫాయతుల్లా, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న

# రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

**ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్**

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** మచిలీపట్నం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూ నియన్ (సిఐటియు) కృష్ణా జిల్లా అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మచిలీ పట్నం మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న అక్టోబర్,నవంబర్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆప్కాస్ ద్వారా ప్రతినెల మొదటి వారంలోనే అందాల్సిన కార్మికుల వేతనాలు రెండు నెలలు పూర్తయి డిసెంబర్ 9వ తేదీ వస్తున్న ఇంతవరకు వారికి అందని పరిస్థితి అని, వెంటనే వారి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సి. ఎఫ్.ఎం.ఎస్ టెక్నికల్ ప్రాబ్లమ్ అంటూ కార్మికులకు వేతనాలు అందించిన పరిస్థితి ఉన్నదని, కానీ ఆఫీసులో పనిచేస్తున్న అధికారులకు పర్మినెంట్ కార్మికులకు వేతనాలు మొదటి వారంలోనే వారికి అందించడం జరిగిందని ఆయన అన్నారు.కేవలం దుమ్ము,ధూళిలో పారిశుధ్యం పనిచేస్తున్న కార్మికులకు మాత్రం వరకు వారికి వేతనాలు అందని పరిస్థితిని,అధికారులు స్పందించి వెంటనే వేతనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ బుల్లెమ్మ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వలన కార్మికులకు వేతనాలు అందని పరిస్థితిఅని, ఈరోజు కార్మికులు వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికార స్పందించి వేతనాలు వెంటనే అందించాలని ఆమే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి డి నాగమల్లేశ్వరరావు,నాయకులు టి వెంకటేశ్వరావు, పి సంజీవమ్మ, ఎర్రంశెట్టి విజయ, కృష్ణవేణి, ఓసూరి శ్రీనివాస్, తాడిశెట్టి శ్రీను, కుమార్, బండి అంకయ్య, కే ఉమామహేశ్వరరావు, వై లలిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సుస్థిర అభివృద్ధిపై శిక్షణ

**విడవలూరు డిసెంబర్ 09 సూర్య న్యూస్** సుస్థిర అభివృద్ధి బిలక్ష్యం అనే అంశంపై రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి సోమవారం చెప్పారు. మంగళవారం బుధవారం రెండు రోజులు ఈ శిక్షణ తరగతులను వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. గ్రామ సర్పంచులకు మండల స్థాయి అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె కోరారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఈవో

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి చేయాల్సిన ఆయా ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా సోమవారం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి కైలాసద్వారం, హాటకేశ్వరం, క్యూకాంప్లెక్సు తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అటవీశాఖ వారి సహకారంతో భీమునికొలను మెట్ల మార్గం, కైలాసద్వారం వద్ద పిచ్చిమొక్కలను తొలగించేపనులు (జంగిల్ క్లియరెన్సు ) వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అదేవిధంగా కైలాసద్వారం నుంచి హాటకేశ్వరం వరకు రహదారికి ఇరువైపులా ఉండే పిచ్చిమొక్కలు కూడా తొలగించాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో ఆ రహదారిపై గ్రావెల్ ఏర్పాటు పనులు కూడా చేయాలని సూచించారు. అదేవిధంగా కైలాసద్వారం వద్ద ఏర్పాటు చేయనున్న చలువపందిర్లు, తాత్కాలిక షెడ్లు, మంచినీటివసతి, తాత్కాలిక విద్యుద్దీకరణ మొదలైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. బ్రహ్మో త్సవాలు ఫిబ్రవరి 19న ప్రారంభమవుతున్నప్పటికీ, పాద యాత్రతో వచ్చే భక్తులు ఉత్సవాల కంటే ముందుగానే క్షేత్రానికి చేరుకోనున్నందున ఏర్పాట్లన్నీ కూడా ఫిబ్రవరి మొదటి వారంలోగానే పూర్తి చేయాలన్నారు. కైలాసద్వారం వద్ద అన్నదానం చేసే భక్తబృందాలకు దేవస్థానం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అక్కడ దాతలు అన్నదానాన్ని ప్రారంభించేంత వరకు భక్తుల రద్దీని అనుసరించి దేవస్థానమే అన్నప్రసాదాలను అందజేసేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.ఉత్సవరోజులలో కైలాసద్వారం మరియు పరిసరాలను, భీమునికొలను మెట్ల ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండేవిధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సమన్వయంతో బ్రహ్మోత్సవాల రోజులలో కైలాసద్వారం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యం గా ఈ శిబిరంలో ఒళ్ళునొప్పులకు సంబంధించిన ఔషధాలతో పాటు పూతమందులు (ఆయింట్మెంట్) కూడా అధికసంఖ్యలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తరువాత హాటకేశ్వర ఆలయాన్ని పరిశీలించారు. హాటకేశ్వర ఆలయ ప్రాంగణ ఉద్యానవనంలో మరిన్ని దేవతా మొక్కలు నాటాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు.అనంతరం క్యూ కాంప్లెక్సును, దర్శనం క్యూలైన్లను పరిశీలించారు. క్యూకం పార్టుమెంట్లలో ఫ్లోరింగులను ఎలాంటి పగుళ్ళు లేకుండా అవసరమైనచోట్ల తగు మరమ్మతులు చేయాలని ఆదేశిం చారు. క్యూకాంప్లెక్సులో మరిన్ని శౌచాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. అన్ని శౌచాలయాలకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. క్యూకాంప్లెక్సులోని మంచినీటి కుళాయిలు, వాష్ బేసిన్లు అన్ని కూడా వినియోగించడానికి అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్సులో వినియోగంలో ఉన్న ప్లాస్టిక్ కుర్చీల స్థానంలో ఎయిర్పోర్టు చైర్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.పెద్దసత్రం సమీపంలో ఏర్పాటు చేస్తున్న పాదరక్షలు భద్రపరిచే గదిని వేగవంతంగా పూర్తి చేయాల న్నారు.ప్రధాన రహదారి నుంచి క్యూకాంప్లెక్సుకు వెళ్ళే మార్గంలో అనగా క్యాంటిన్ నెం-1 భవనాన్ని తొలగించిన ప్రదేశంలో బండపరుపు వేసే చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.అదేవిధంగా శ్రీశైలటీవి ప్రసారాలు చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులు తిలకించేందుకు వీలుగా క్యూకాంప్లెక్సులో ఎల్.ఈ.డి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. క్యూ కాంప్లెక్సులో ఎటువంటి తొక్కిసలాటలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై పోలీస్ శాఖ వారి పూర్తి సహాయ సహకారాలను పొందాలన్నారు.కైలాసద్వారం ఏర్పాట్ల పరిశీలనలో దేవస్థాన ఇంజనీరింగ్, భద్రతా అధికారులతో పాటు స్థానిక అటవీశాఖ రేంజ్ అధికారి సుభాష్ రెడ్డి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్ల పరిశీలనలో ఇంజనీరింగ్ అధికారులతో పాటు క్యూకాంప్లెక్సు విభాగపు అధికారులు కూడా పాల్గొన్నారు.






సూర్య
మంగళవారం 10 డిసెంబర్, 2024

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీలు చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గర్భవతి మహిళలు కు భోజనం వడ్డించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ**

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 09 సూర్య న్యూస్** మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తనిఖీ చేశారు.ప్రతి నెల 9వ తేదీన





ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కింద గర్భిణీ స్త్రీలకు అందించే భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేయడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే స్వచ్ఛందంగా పసుపుల బ్రదర్స్ సహకారంతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ బుక్కరాయసముద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు భోజనం వసతి తిరిగి ప్రారంభించారు అలాగే గర్భిణీ స్త్రీలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు ఆసుపత్రిలో కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఆస్పత్రిలోని ఖాళీ స్థలాలను పరిశీలించి కమిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కు వైద్యసేవలు అందించే విషయంలో చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేసి,ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా అందించడం జరిగిందని రోగులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఆసుపత్రిలోని వైద్యులను అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత, పసుపుల శ్రీరామ్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, రవీంద్ర, ఓబుల పతి , పసుపుల హనుమంత్ రెడ్డి, బోయ నరేష్ ,బుల్లె నారాయణస్వామి , అన్నిరి కిరణ్ ,ఎమ్మార్వో పుణ్యవతి,ఎంపీడీవో సాల్మాన్ రాజు, డాక్టర్ స్వాతి లక్ష్మి , ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కాకినాడ బ్యూరో డిసెంబర్ 09సూర్య న్యూస్** : జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.కార్యక్రమమునకు 43 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన)ఎంజేవి భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సకల సౌకర్యాలతో విద్యా బోధన

**పర్యాటనకు వచ్చిన న్యాక్ బృదానికి వివరించిన ఐటీడీఏ పీఓ**

**మణుగూరు డిసెంబర్ 09 సూర్య న్యూస్:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో విద్యాబోధన గావించి వారికి పై



చదువులు చదవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ న్యాక్ బృందానికి తెలిపారు. సోమవారం మణుగూరు మిట్టగూడెం గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో పర్యటనకు వచ్చిన న్యాక్ బృందాన్ని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలకు సంబంధించిన అంశాలను ఆయన వారికి వివరించారు. గురుకులం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చక్కటి మెనూతోపాటు నిష్ణాతులైన ఫ్యాకల్టీలతో విద్యాబోధన, ల్యాబరేటరీ సౌకర్యం కంప్యూటర్ శిక్షణ సమయానుకూలంగా ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు విశాలమైన ఆటస్థలం, సైన్స్ ల్యాబ్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు జేఈఈ నెట్ ఎంసెట్ కోచింగ్ కొరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నామని అలాగే ర్యాంక్ వచ్చినవారు వివిధ రాష్ట్రాలలో ఇంజనీరింగ్ డాక్టర్లుగా చదువుతున్న విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయము అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల స్టడీ పట్ల వారి యొక్క మేధాశక్తి పట్ల ఉన్న పరిజ్ఞానాన్ని తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల వారి ఆరోగ్యం విషయంలో కూడా ఎటువంటి సమస్యలు వచ్చిన 24 గంటలు పని చేసేలా ఏఎన్ఎంలను పర్యవేక్షణ కొరకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఈ కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన అన్ని వసతులు కల్పించి మంచి విద్యాబోధన గావిస్తున్నామని ఆటవిడుపుగా విద్యార్థులను విహారయాత్రలకు తీసుకొని వెళ్లడం కూడా జరుగుతుందని ఆయన వారికి తెలిపారు. అనంతరం ఎల్లప్ప మునిరాజ్ ప్రొఫెసర్ న్యాక్ బృందం చైర్ పర్సన్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఏర్పడిన నాటి నుండి ఐదేళ్ల కాలంలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాల గురించి, పూర్వ విద్యార్థుల విద్యా పరంగా నైపుణ్యాలు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల స్థాయి సామర్థ్యాలు క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని, ఈ నివేదిక ఆధారంగా ఈ కళాశాలకు గ్రేడ్ ప్రకటించి ఆ గ్రేడ్ ప్రకారము యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ నుంచి కళాశాలకు నిధులు విడుదలవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాక్ బృందం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ లాబ్రిన్ తుంగ, ప్రిన్సిపాల్ దిలీప్ సేథ్,ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్ మరియు కళాశాల లెక్చరర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా తెలంగాణ తల్లి సోనియమ్మ

**మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు..సోనియమ్మ ఆశీస్సులతోనే ప్రజా పాలన**

**నాయకులు కంచర్ల చంద్రశేఖర్, దేవిప్రసన్న, ఆళ్ళ మురళి, నాగా సీతారాములు, శంకర్ నాయక్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్** కోట్లాదిమంది తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకురాలు సోనియమ్మ అని ఆమె తెలంగాణకు తల్లి లాంటిదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు జరిపారు. కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏళ్ల తరబడి సుదీర్ఘంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరిగితే చివరకు సోనియా గాంధీ ధైర్యంతో పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని తెలంగాణను పాలించడానికి దశా దిశా మార్గ నిర్దేశం చేసిన మహనీయురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. తెలంగాణకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా కాంగ్రెస్ అండగా ఉంటుందని సోనియా ఓ తల్లిలా భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డలకు సోనియానే తల్లి అన్నారు. తెలంగాణ ప్రజల కోసం సోనియా ఆరు గ్యారంటీలను ఇచ్చి మరింత భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సమిష్టి కృషి వల్లే నేడు ప్రభుత్వం పదవుల్లో



ఏర్పడిందని, ఇన్నేళ్లు కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఎన్నొ కేసులు ఎదుర్కొ న్నారని.. కార్యకర్తలకు మాట ఇస్తున్నామని వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు లతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పెదబాబు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్, సెంట్రల్ రైల్వే బోర్డ్ సభ్యులు, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, దిశ కమిటీ సభ్యులు ఆనంద్ రావు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు,



సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, బాలిశెట్టి సుందర్ రాజ్, సుందర్ లాల్ కోరి, కెకె శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, బాల ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, రాజుగౌడ్, జయప్రకాష్, పూనెం శ్రీనివాస్, అంతడపుల కృష్ణ, బండి వెంకటేశ్వర్లు, యాసారపు నర్సింహారావు, జిడీ మహేష్, లాలు, చిన్న, చింత రమేష్, కొంపల్లి వీరయ్య, కడియాల సత్య నారాయణ, బొబ్బిల రాజు, చింత మాధవ్, బొబ్బల వెంక ట్ యాదవ్, పెనగడప నాగారాజు, కున్సోత్ కిషన్, బోదాసు కన కరాజు,అజ్మిరా మంగ్య,ధారావత్ లక్ష్మణ్,మహిళా నాయకు రాళ్లు వాణిరెడ్డి, హైమావతి, రమాదేవి, రుక్మిణి, శాంతి, స్వాతి రెడ్డి, స్వప్నరెడ్డి, హేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చక్కగా చదువుకోవాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట డిసెంబర్ 09 సూర్యన్యూస్** అన్ని వనరులను ఉపయోగించుకుని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



హితవు చెప్పారు. పెనుగంచిప్రోలు కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లేపల్లి సుధానంద్ ఏర్పాటు చేసిన 10వ తరగతి భౌతిక రసాయన శాస్త్రము అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాతయ్య పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం జిల్లేపల్లి సుధీర్ బాబు, జిల్లేపల్లి సుదానంద్ వారి వితరణతో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్య దశ లోనే చదువు పట్ల ఆసక్తి ఉండాలని సబ్జెక్టులలో ఫిజికల్ సైన్స్ కష్టం అనే అభిప్రాయం ఉంటుందని వాటిని నివారించడానికి ఫిజిక్స్ ఉపాధ్యాయులు చేసే ఈ ప్రయత్నం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని అన్నారు. డాక్టర్ చదువుకోవాలంటే నీట్ ఎగ్జాంలో ఫిజికల్ సైన్సో ప్రావీణ్యం ఎంతో అవసరమని అన్నారు. సైన్సు మెటీరియల్ తయారు చేయడం తోపాటు గెస్ట్ స్పీకర్ గా వచ్చిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభినందించి ఘనంగా సత్కరించారు.సుధీర్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణ పై కూడా దృష్టి సారించాలని చెప్పారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జామా మోహన్ రావు, సొంగా ప్రసాద్ లు కూడా శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. పదో తరగతి విద్యార్థులు 84 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈకార్యక్రమంలో ముక్కా సత్యనారాయణ ,ఎస్ఐ అర్జున్, నూతలపాటి కృష్ణ ,పచ్చల సునీల్ కుమార్ ,వేగినేటి రమణ, రాము మాస్టారు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం ధరలు తగ్గించిన ప్రభుత్వం:ఎక్సైజ్ సి.ఐ. ఆచారి



**పాడేరు డిసెంబరు09 సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించిదని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సి. ఐ. ఆచారి సోమవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. మాన్సన్ హౌస్ బ్రాంది పాత ధరలను కొత్త ధరలను వెల్లడించారు. మాన్సన్ హౌస్ (750 ఎం ఎల్) పాత ధర రూ.870లు, కొత్త ధర రూ.760 లుగా విక్రయిస్తారని చెప్పారు. పింట్ (375 ఎం. ఎల్) పాత ధర రూ.440లు, కొత్త ధర రూ.380లు, నిప్(180 ఎం. ఎల్) పాత ధర రూ.220 లు, కొత్త ధర రూ.190లకు మద్యం దుకాణాలలో విక్రయిస్తారని చెప్పారు. ప్రస్తుతం పాడేరు మద్యం దుకాణాంలో ఓల్డ్ స్టాక్ నిల్వ ఉంటే పాత ఎం. ఆర్.పి ధరలకు విక్రయిస్తారని పేర్కొన్నారు. కొత్త స్టాక్ వస్తే కొత్త ఎం ఆర్పి ధరలకు విక్రయిస్తారని తెలియ జేసారు. మద్యం కొనుగోలు దారులు పాత కొత్త ధరలను గమనించాలని సూచించారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**జగ్గయ్యపేట డిసెంబర్ 09 సూర్యన్యూస్** బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనాలోచితంగా ప్రవేశపెట్టిన న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యూవల్ చేయుటకు 5 వకాలత్ లను




తప్పనిసరిగా సమర్పించాలనే నిబంధనను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల మనోభావాలతో చెలగాట మాడితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, మాజీ బార్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటరామయ్య,వై ధనుంజయుడు,సామినేని వెంకటేశ్వరావు, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, లైబ్రరీ సెక్రెటరీ చిన్న గాంధీ, గుంటక లక్ష్మి నారాయణ, కృష్ణయ్య, కే సీతారాములు, జంగా నరసరాజు,రావూరి లక్ష్మీనారాయణ,పూల నాగరాజు,బిక్షమయ్య, అశోక్,అంకమరాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**రాయదుర్గం డిస్టెంబరు 09 సూర్య న్యూస్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ నందు నాలుగు గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు బీమా గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డ్స్ బృందం తెలిపారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రధాన అధ్యాపకులు వీరేష్ ఆధ్వర్యంలో నగదు బహుమతి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్





కళాశాలలో విద్యను అభ్యసించిన బి పోసికకు పదివేల రూపాయలు బంగారు పతకం అందించారు అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్నట్లు డాక్టర్ కేజీ సిద్దేశ్వర తెలిపారు.భీమక్క రామప్ప జ్ఞాపకార్థం ఈ ప్రోత్సకాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రూపులోను అధిక మార్కులు సాధించిన వారికి 5000 రూపాయలు నగదును మెరిట్ వచ్చిన వారికి బంగారు పథకాలు బహుకరి స్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మా జాతిని పట్టించుకోరా- సిపిఐ

**బేడ బుడగ జంగం జాతి వారికి ఇంటి స్థలాలు కేటాయించాలి**

**రాయదుర్గము డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** బేడ బుడగ జంగం ప్రజలు 40 కుటుంబాలు ఉన్నాయి, కొన్ని సంవత్సరాలుగా సంచార జీవనం సాగిస్తూ అనేక ఇబ్బందులు వెదురుకుంటున్నట్లు సిబిఐ పట్టణ కార్యదర్శి కొట్రస్ అన్నారు, సోమవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ముందు నిరాశన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ, ఎన్నో ప్రభుత్వాలు మారిన వారికి మాత్రం ఇల్లు కేటాయించి నిర్మించడంలో పూర్తిగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు . వారికి ఆధార్ కార్డు రేషన్ కార్డు ఓటర్ ఐడి కార్డు కరెంట్ బిల్లులతో ఉన్నప్పటికీ ప్రభుత్వం జాతి పట్ల నిర్లక్ష్యంగా వహించడం తగదు అన్నారు,సర్వే నంబర్ 158 లో గత ఎమ్మార్వో చిట్టి బాబు అక్కడ కొన్ని సెట్లు స్థలం ఉంది అక్కడ వెళ్లి చదను చేసుకోండి అని స్థానిక సర్వేయర్ ను పంపించి ఆ స్థలంను ప్రజలకు చూపించడం జరిగిందన్నారు, ప్రస్తుతానికి బొంత డేరాల్లో బాధితులు నివేశస్థలంగా ఏర్పాటు చేసుకోవాలని కొండల మీద ఉన్న రాళ్లను గుంతలను చదును జీవనం సాగించేవారని వివరించారు గత వారం కిందట ఆ స్థలాన్ని వేరొకరికి ఇచ్చారని అక్కడికి రావడం ఆందోళన చెందాల్సిన పరిస్థితి



ఏర్పడిందన్నారు రకరకాల వృత్తులు సంపాదించిన డబ్బులు తెచ్చుకున్న సొమ్ము కూడా ఖర్చు చేసేసారు దానిపైన ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో గత 10 15 రోజులుగా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ మేము చదును చేసుకున్న స్థలాన్ని మాకు కేటాయించండి అని వేడుకుంటున్న అధికారులు మాత్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ధోరణి అవలంబిస్తున్నారని మండిపడ్డారు మున్సిపల్ కమిషనర్ కు సంబంధించిన పూర్తి ఆధారాలతో సమర్పించి ఎమ్మార్వో కార్యాలయం ధర్నా చేపట్టి కమిషనర్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి




నిరసన తెలిపామన్నారు, ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు నాగరాజు బేడ బుడగ జంగం ప్రజలు నాగయ్య జమ్మన్న పెద్ద బాలయ్య వన్నూరుస్వామి ఆనంద్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గొడౌన్లు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పాడేరు డిసెంబరు 09 సూర్య న్యూస్:** స్థానిక డిగ్రీ కళాశాలలో ఉన్న ఇవి ఎం గొడౌన్లను జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ సోమవారం తనిఖీ చేసారు. 28 అరకువ్యాలీ





అసెంబ్లీ నియోజక వర్గం ( ఎస్టి), 29 పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ( ఎస్టీ) 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం ( ఎస్టీ), అరకు వ్యాలీ పార్లమెంటు నియోజక వర్గం ( ఎస్టీ) గొడౌన్లకు సీలు వేసిన తాళాలను తెరచి ఇవిఎంలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఇవి ఎం గొడౌన్ల తనిఖీలో భాగంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసామని పార్టీల ప్రతినిధులు గొడౌన్ల వద్ద చేపట్టిన భద్రతా చర్యలు పై సంతృప్తి వ్యక్తం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, పాడేరు తాహశీల్దార్ వంజంగి త్రినాధరావు, డిప్యూటీ తాహశీల్దార్లు, రెవెన్యూ ఇన స్పెక్టర్లు, వై ఎస్ ఆర్ సిపి, బిజెపి, ఆమ్ ఆద్మీ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**పామిడి డిసెంబర్ 09 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం కావడంతో వేకువ జాబులు నాలుగు గంటల నుండి ఈవో కిష్టయ్య ప్రధానార్చకుడు రామేశ్వర స్వామి ఆధ్వర్యంలో మూలవిరాట్ కి పలాభిషేకాలు అర్చనలు చేశారు అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తాదులు బాలు తీరారు భక్తాదులు మాట్లాడుతూ శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయానికి ఒక చరిత్ర ఉన్నది ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి దేవాలయంలో ఎవరైనా స్వామివారిని నిత్యం కులుస్తూ ఉంటే వారి కుటుంబాలు సుఖసంతోషంగా ఉండడమే గాక హాయిగా జీవిస్తారని తెలియజేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలలో బొర్రా గోపి మూర్తికి

## యుటిఎఫ్ విజయోత్సవం

**గోపాలపురం డిసెంబర్ 09సూర్య న్యూస్:** తూర్పు పశ్చిమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బొర్రా గోపి మూర్తి భారీ విజయం సాధించడంతో ఉపాధ్యాయ సంఘం




నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక చెక్పోస్ట్ సెంటర్ వద్ద యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో విజయోత్సవ ర్యాలీ ఎమ్మెల్సీ ఎన్నికలలో బొర్రా. గోపి మూర్తి. భారీ విషయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, విజయోత్సవ ర్యాలీ చేసి .మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఏ జాన్ బాబు, జి వెంకటేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, ఎలిపే. వెంకటేష్, వి ఎస్ ఆర్ కె వి ప్రసాద్, జి రవి, ఎస్కె ఇ ధైతుల్లా సిహెచ్. సూరి చంద్రం, జై శ్రీనివాస్, పి తేజ తదితరులు పాల్గొన్నారు.

### కండక్టర్ ప్రసాదరావు గల్లీలో కుర్రోడు

## ఢిల్లీలో నేషనల్ అవార్డులు

**గోపాలపురం డిసెంబర్09 సూర్య న్యూస్:** జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో కండక్టరు డాక్టర్ కౌలూరి .ప్రసాదరావుని మరో రెండు నేషనల్ అవార్డులు వరించాయి.డిసెంబరు



8 న దళిత సాహిత్య అకాడెమీ ఆధ్వర్యంలో,న్యూఢిల్లీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో,మహాత్మ జ్యోతీరావ్ పూలే ఎక్సెలెన్స్ అవార్డు, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఫెలోషిప్ పురస్కారాలను కౌలూరి. ప్రసాదరావు అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన ఈ వేడుకలో దేశం నలుమూలల నుండి,వివిధ రాష్ట్రాల కవులు,కళాకారులు పాల్గొని,పురస్కారాలు అందుకున్నారు. ఈ అవార్డు ఫంక్షన్ అకాడెమీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. ప్రొఫెసర్,డా?ఎస్.సుమానాక్షర్ సారధ్యంలో,ముఖ్య అతిథి గా కేంద్ర మాజీ హెూం మంత్రి,ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్,సుశీల్ కుమార్ షిండే ఆధ్వర్యంలో,ఆంధ్రా అకాడెమీ అధ్యక్షుడు డా? మట్టా ప్రభాత్ పర్యవేక్షణలో కన్నుల పండుగల అంగరంగ వైభవంగా ఘన సత్కారం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, గోపాలపురం మండలం వేళ్ళచింతలగూడెం గ్రామస్థుడైన కౌలూరి. ప్రసాదరావు, జంగారెడ్డి గూడెం ఆర్టీసీ డిపోలో ,కండక్టరుగా పని చేస్తున్న విషయం విదితమే. సాహిత్యంలోనూ, చదరంగంలోనూ విశేష కృషి చేస్తూ, అత్యంత ప్రతిభావంతునిగా.గల్లీ నుండి ఢిల్లీ వరకూ వ్యాపించిన ప్రసాద్ ప్రతిభని గ్రామస్థులు,సహెూద్యోగులు వేనోళ్ళ కొనియాడుతూ,మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషిస్తున్నారు.

## 11న చెరువుల వేలంపాట

**గోరంట్ల డిసెంబర్ 09 సూర్య న్యూస్** మండల పరిధిలోగల నార్సింపల్లి పంచాయతీకి చెందిన రెండు చెరువులను ఈనెల 11వ తేదీన చేపల పట్టుటకు లీజుకు బహిరంగ



వేలం పాట నిర్వహించను న్నట్టు నార్సింపల్లి పంచాయతీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పంచాయతీ పరిధిలో గల బూదిలి చెరువు, బూడి దగడ్డ పల్లి చెరువు కు చేపలు పట్టేందుకు లీజుకు వేలం పాటను 11.12.2024 వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్ తో పాటు బూదిలి చెరువుకు 30,వేలరూపాయలు, బూడిదగడ్డ పల్లి చెరువుకు 20వేల రూపాయల నగదు కట్టి బహిరంగ వేళల్లో పాల్గొనాలని వేలంలో అధికంగా పాడిన వారికి లీజు దారుడుగా నిర్ణయిస్తామని తెలిపారు.

## పులివెందుల్లో ఘనంగా ముందస్తు సేమీక్రిస్మస్ వేడుకలు

**పులివెందుల డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** పులివెందుల పట్టణంలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీలో గల యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం సేమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపీ నాయకులు వైయస్ మదన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, పులివెందుల అర్బన్ సీఐ టి.నరసింహులు పాల్గొన్నారు. ముందుగా క్రిస్మస్ కేకును కట్ చేసి ప్రజలకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం చిత్తూరు జిల్లాలో కొంతమంది పాస్టర్స్ పై దాడి జరగడం చాలా శోచనీయమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో లౌకికతత్వం కలదని ఇక్కడ ఎవరైనా స్వేచ్ఛగా బ్రతికే హక్కు కలదని ఇది భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న దేశమని ఇక్కడ ఎవరైనా ఏ మతం వారైనా ప్రచారం చేసుకోవచ్చని కానీ క్రైస్తవులపై ఈ విధంగా దాడి చేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్



ప్రశాంత్ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో క్రైస్తవులకు స్వతంత్రంగా పరిచర్యలు చేస్తున్న దైవజ్ఞులకు సామూహిక సమాధుల తోటను ఏర్పాటు చేయాలని అది ఏ ఒక్క సంఘానికి పరిమితం కాకుండా చూడాలని గతంలో ఒక మహిళ చనిపోతే పూడ్చి పెట్టేటందుకు స్థలము లేక బ్రతిమాలి అక్కడ పూడ్చాల్సి వచ్చిందని ఇలాంటి సమస్యలు తలెత్తకుండా క్రైస్తవులందరికీ ఒకే సమాధుల తోట ఉండేలా చూడాలని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ స్పందిస్తూ గత వైసీపీ ప్రభుత్వంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల అధునాతనంగా సమాధుల తోటను నిర్మించేందుకు ఏర్పాటు చేశామని దురదృష్టవశాత్తు ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో ఆ పనులు మధ్యలో ఆగి పోయాయని ఈ మధ్యనే కలెక్టర్ ను కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. సమాధుల తోట పూర్తయ్యేదానికి మా వంతు కృషి చేస్తూనే ఉంటామని అన్నారు. అనంతరం అతిధులను దుశ్శాలువాలతో పూలమాలలతో పులివెందుల పాస్టర్స్ అసోసియేన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు నూతన వస్త్రాలను బహుకరించి అతిథులకు ఘనంగా విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఉదయ్ కిరణ్ వైస్ ప్రెసిడెంట్, పాస్టర్ దేవరాజు సెక్రటరీ, పాస్టర్ కృపా రాజు ట్రెజరర్, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## కాఫీ కొనుగోలు పై దృష్టి సారించాలి

**రాష్ట్ర జీసీసీ చైర్మన్.కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు డిసెంబర్ 09 సూర్య న్యూస్:** జిసిసి రాష్ట్ర కార్యాలయం విశాఖపట్నంలో జిసిసి సిబ్బందితో రివ్యూ మీటింగ్ ని జిసిసి ఎండి కల్పన కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ



రివ్యూ మీటింగ్ లో ముఖ్య అతిథిగా జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... జిసిసి లో పనిచేస్తున్న ప్రతి యొక్క ఉద్యోగి కాఫీ కొనుగోలుపై దృష్టి సారించాలని, 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు లక్ష్యంగా పనిచేయాలని, జిసిసి బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని ఎక్కడ తప్పు జరిగిన ఊరుకునేది లేదని కాఫీ కొనుగోలులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని జిసిసి పట్ల గిరిజన రైతులకు ప్రజలకు నమ్మకం కలగాలని ప్రజలకు జవాబు దారితనంగా మెలగాలని జిసిసి బలోపేతానికి గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని జిసిసి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జిసిసి ఉద్యోగస్తులను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిసిసి ఎండి కల్పనకుమారి రాష్ట్ర జిల్లా మండల స్థాయి జిసిసి అధికారులు పాల్గొన్నారు.

## వన వాసీ విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

**చర్ల డిసెంబర్ 09 సూర్య న్యూస్:** వన వాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు రూ. 12వేల విలువ చేసే క్రీడా సామగ్రి, దుప్పట్లు, నోట్ పుస్తకాలను



అందచేశారు. సోమవారం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, చింతకుంట రైతు క్లబ్ చైర్మన్ కొత్తవల్లి రామాంజనేయులు కుమార్తె బొల్లి తేజస్వీ - సందీప్ దంపతుల వివాహ దినోత్సవం పురస్కరించుకొని రామాంజనేయులు - శ్రీదేవి దంపతులు వితరణ గావించారు. విద్యార్థులు ఆడుకునేందుకుగాను క్రీడా సామగ్రితోపాటు షటిల్ బ్యాట్స్ నెట్, కాక్ లతో పాటు నోట్ పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు అందచేసి విద్యార్థులందరికీ స్వీట్స్, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ గౌరవ నలహాదారులు బీవీఎస్ఎల్ నర్సింహారావు, ప్రాంత మహిళా నహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత కమిటీ సభ్యులు గోగికార్ రాం లక్ష్మణ్, వేములవల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**గోరంట్ల డిసెంబర్ 09 సూర్య న్యూస్** పట్టణం లోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి ,వినతి పత్రం అందజేశారు, ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి ని కోరుతూ టీడీపీ నాయకులు బాలకృష్ణ నాయుడు, సాకే నాగేంద్ర, ఆర్టీడీ వెట్ డాక్టర్ వన్నప్ప, ఉత్తన్న మరియు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ సేవలు ఆదర్శనీయం

**:ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్**

**పాడేరు డిసెంబరు 09 సూర్య న్యూస్:** ఐటిడి ఏ పి. హెచ్. ఓ స్వర్గీయ ఎన్. అశోక్ సేవలు ఆదర్శనీయమైన సేవలు అందించారని ఐటిడిఏ పి. ఓ. వి. అభిషేక్ అన్నారు. సోమవారం




ఐటిడి ఏ సమావేశ మందిరం లో ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర రావు, ??. వేంకటేశ్వరరావు, పరిపాలనాధి కారి ఎం. హేమలత, పి. హెచ్. ఓ, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ కాఫీ అభివృద్ధికి నిరంతరం పాటుపడ్డారని అన్నారు. వివాద రహితుడుగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. కాఫీ రైతులతో స్నేహపూర్వకంగా ఉండేవారని చెప్పారు. ఏపని అప్పగించినా కాదన కుండా చేసేవారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఎవరు వచ్చినా ఆయన్నే లైజాన్ అధికారిగా నియమించేవారమని అన్నారు. సాధారణ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులకు లైజాన్ అధికారిగా విజయవంతంగా విధులు నిర్వహించి అధికారుల ప్రశంసలు పొందారని చెప్పారు. ముందుగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఐటిడి ఏ అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అకౌంట్స్ అధికారి శ్రీనివాస్ కుమార్ ఐటిడిఏ కార్యాలయం లో ఉన్న వివిద విభాగాల అధికారులు, సబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు నమోదు


**పామిడి డిసెంబర్ 09 సూర్య న్యూస్** స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినా కొంతమంది కుల వీక్ష చూపుతూ కులం పేరుతో దూషిస్తున్నారని ఎక్కడో చెబుతూ ఉన్నాం



కానీ గుంతకల్లు నియోజకవర్గం లోనే గుత్తి ఆర్ఎస్ లో నివాసముంటున్నటువంటి సుధారాణి అనే మహిళ సునీత మహిళపై కులం పేరుతో దూషిస్తూ ఇస్తారాజ్యంగా మాట్లాడడమే గాక నీకు ఎవరు వస్తారు నీ కందు ఎవరైనా ఉన్నా వారిని అండగా పిలుచుకో ఎవరు నన్ను ఏమి చేయలేరు అనే విధంగా ఇష్టారాజ్యంగా మాట్లాడడంతో సునీత దిక్కు తోచని పరిస్థితుల్లో కుల సంఘాలను మద్దతు తీసుకొని గుత్తి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విచారించగా విచారణలో వాస్తవాలు తెలిసిన వెంటనే కేసు నమోదు చేసిన వెంటనే డి.ఎస్.పి సోమవారం విచారణ చేపట్టే సమయంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు సాకే గోవింద్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది కులవ్యక్షత చూపుతూ ఎస్సీ, ఎస్టీలను చిన్న చూపు చూస్తున్నారు మీలాంటివారు మాపై దయవుంచి ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సుధీర్ ,మధు అశోక్, ఓబులేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం డిసెంబర్ 09సూర్య న్యూస్ :** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా భావించి సకాలంలో పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశపు మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇన్చార్జి డిఆర్ఓ కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, అదనపు ఎస్పీ వీవీ నాయుడు, బందరు ఆర్డిఓ కే.స్వాతిలతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకుని వీలైనంత త్వరగా వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు.తన ధాన్యంతో పాటు తన కుమారుడికి చెందిన ధాన్యం మొత్తం 477 బస్తాలు మిల్లుకు వెళ్లకుండా కళ్లెం వద్దే ఉండిపోయాయని, దీనిపై అధికారులెవరూ పట్టించుకోవడంలేదని, ప్రస్తుత వాతావరణ మార్పులతో ఎంతో ఆందోళన చెందుతున్నానని, ధాన్యం మిల్లుకు చేరే విధంగా సహాయం చేయాలని ఉయ్యూరు మండలం రొయ్యూరుకు చెందిన లుక్కా ఓంకారం కలెక్టర్కు అర్జీ ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ధాన్యం తరలింపుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని



జాయింట్ కలెక్టర్కు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో అప్పటికప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడి ధాన్యం తరలింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తన కొడుకు మల్లా కొండ పుట్టుకతో పూర్తి దివ్యాంగుడని, ఒకరి సహాయం లేకుండా తన పనులు ఏవీ చేసుకోలేడని వివరిస్తూ ప్రస్తుతం రూ.6వేల పింఛను పొందుతున్నాడని, రూ.15 వేల పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఇటీవల తన భర్త క్యాన్సర్ వ్యాధితో మరణించాడని, తనకు మరో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, తన కొడుకు పరిస్థితి వల్ల ఎక్కడికీ వెళ్లి పనిచేసుకోలేని పరిస్థితి తనదని, తమపైన దయ చూపి కుమారుడికి పింఛను మంజూరు చేయాలని పెడన మండలం, పెడన పట్టణం పదవ వార్డుకు చెందిన మల్లా శాంతి అర్జీ సమర్పించారు.మా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, మురుగు కాలువలు నిర్మించాలని గతంలో మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని, ఈ సమస్యతో కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని తాడిగడప తులసి నగర్ కు చెందిన డి నాగేశ్వరరావు అర్జీ ఇచ్చారు. మరణించిన వారిని ఖననం చేయుటకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ అభ్యర్థనను పరిశీలించి స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామస్తులు కలెక్టర్కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 10 డిసెంబర్, 2024

## సీతానగరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట కోరుకొండ ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఆందోళన

**ముగ్గళ్ళ ఇసుక ర్యాంపు వద్ద ఇసుక లోడ్ చేయడానికి నిరాకరిస్తున్నారు**

**తూర్పుగోదావరి/ సీతానగరం డిసెంబర్ 09 సూర్య న్యూస్:** కోరుకొండ పరిసర గ్రామాలకు చెందినటువంటి ట్రాక్టర్ల యజమానులు సోమవారం సీతానగరం తాసిల్దార్




కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కోరుకొండ పరిసర గ్రామాలకు చెందినటువంటి ట్రాక్టర్ల ను సీతానగరం మండలం ముగ్గల్ల ఇసుక ర్యాంపు వద్ద ఇసుక లోడ్ చేయడానికి నిరాకరిస్తున్నందుకు వారు ఆందోళన చేపట్టారు. సీతానగరం మండలానికి చెందినటువంటి ఇసుక ట్రాక్టర్ల యజమానులు కోరుకొండ మండలంలో ఇసుక విక్రయిస్తున్నారని, కోరుకొండ మండలానికి చెందినటువంటి ట్రాక్టర్లకు ముగ్గల్ల ఇసుక ర్యాంప్ నుండి ఇసుకను లోడ్ చేయటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా పేదవారమని తాము ట్రాక్టర్ల పైనే ఆధారపడి ఉన్నామని ఇసుక రవాణా లేకపోవడం వలన ట్రాక్టర్లు ఖాళీగా ఉండి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే సీతానగరం మండలానికి చెందినటువంటి ఇసుక ట్రాక్టర్లను కోరుకొండలో అడుగు పెట్టనివ్వమని వారు అన్నారు. సోమవారం ఉదయం కాపవరం వద్ద సీతానగరం మండలానికి చెందినటువంటి ఇసుక ట్రాక్టర్లను కోరుకొండ పరిసర గ్రామాల ఇసుక ట్రాక్టర్ యజమానులు నిలుపుదల చేశారు. అనంతరం సీతానగరం తాసిల్దార్ కార్యాలయం వద్ద వారు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి శ్రీను, జాజుల వీరబాబు, ఉల్లి సంజయ్, గంధం రామకృష్ణ, ఆకుల వీరపండు, అల్లాడి శ్రీను, బరుసు బుజ్జయ్య, సూరంపూడి సత్యనారాయణ, కాళ్ళ శ్రీనివాస్, నల్ల ధర్మరాజు, పిల్లి శీను , పిల్లి శివ, కొత్తపల్లి నవీన్, పట్టపగలు సీతారాం, బక్కిన సింహం, బస్సు బాబి, సోమన శివ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

**నెం 1650 నూతన కార్యవర్గం సభ్యుల ఉన్నతికి కృషి చేస్తాం**

**రాజమహేంద్రవరం (సిటీ ) డిసెంబర్ 09సూర్య న్యూస్:** క్రెడిట్ సొసైటీలో సభ్యులుగా ఉన్న వారందరి ఉన్నతికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రాజమండ్రి



మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ (నెం 1650) నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది. నగరంలోని బైపాస్ రోడ్డు సమీపంలో గల చేనేత వస్త్రాలయ ప్రాంగణంలో సొసైటీ నూతన కార్యవర్గానికి సభ్యులు పెద్ద ఎత్తున సత్కరించారు. సొసైటీ నూతన అధ్యక్షుడిగా బీవీవీ రమణ, ఉపాధ్యక్షునిగా అల్లం ఏసు, కోశాధికారిగా కారింగి శ్రీనివాసరావు, డైరెక్టర్స్ గా పొట్నూరి నాగేంద్రరావు, బంగారు స్వంతన రావు, మంగళగిరి వెంకట రమణ, బంగారు ప్రసాద్, ముత్యాల వర సింహాచలం, నిమ్మకాయల శ్రీనివాసరావు ఎన్నిక కాగా వీరందర్నీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రెడిట్ సొసైటీ మాజీ అధ్యక్షుడు అల్లం పోలయ్య, ఉపాధ్యక్షుడు సింహాచలం, పలువురు మాజీ డైరెక్టర్లు, మాజీ కార్పొరేటర్ చెన్నా వీరభద్రరావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు ప్రాంతాల్లోని పేదలకు దుప్పట్లు చీరలు హాట్ బాక్సులు పంపిణీ చేసిన ఈఎంసీ ఫౌండేషన్

**దుత్తలూరు డిసెంబర్ 09సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు నిన్నటి ఆదివారం నుంచి ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో





గల సురా పాపిరెడ్డి నగర్ లో గల చర్చి సంఘ విశ్వాసులు పేదలకు పాస్టర్ సుందరం పాస్టర్ బెంజమిన్ సూచనలు మేరకు వారి ఆధ్వర్యంలో దుప్పట్లు మరియు నూతన సంవత్సరపు క్యాలెండర్స్ పంపిణీ చేయడం జరిగింది, అలాగే ప్రకాశం జిల్లా పి సి పల్లి మండలం శంకరాపురం గ్రామంలో చిన్నారులకు పాస్టర్ ప్రసాద్, పాస్టర్ ఇర్మియా మరియు సంఘ పెద్దలు బాబు, కొండయ్య, తిమోతి సూచనలు మేరకు వారి ఆధ్వర్యంలో హాట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది, అలాగే దగదర్తి మండలం కట్టుబడి పాలెం గ్రామంలోని గిరిజనులకు సంఘ కాపరి పాస్టర్ మార్క్, పాస్టర్ ఇమ్మానియేల్, పాస్టర్ ఇస్సాకు సూచనలు మేరకు వారి ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు మరియు నూతన సంవత్సరపు క్యాలెండర్స్ ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, శీతాకాలం సందర్భంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల పేదలను మరియు వృద్ధులను, దృష్టిలో ఉంచుకొని వారికి దుప్పట్లు, అలాగే క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు చీరలు, చిన్నారులకు హాట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఫౌండేషన్ ద్వారా అనేక ప్రాంతాల్లో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ముందు రోజుల్లో కూడా ఈఎంసీ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయు నిమిత్తం ఆ దేవుని ప్రార్థిస్తూ ఉన్నానని ఆయన అన్నారు.

# మాన్యంలో ఆగని నల్లారాయి అక్రమ క్వారీలు

**దేవరపల్లి క్వారీ నిలిపేయాలని గత కొంతకాలంగా ఆందోళన**

**అనుమతికి మించి హై రీగ్ తవ్వకాలు-నోరు మెతపని మైనింగ్ అధికారులు**

**పాడేరు డిసెంబర్ 09సూర్య న్యూస్:** పకృతి అందాలకు నిలయమైనటువంటి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటు చూసినా కనుచూపు మేరకు పచ్చని అడవులతో దర్శనమిస్తూ పర్యటకులకు ఆహ్లాదపరిచే వాతావరణం ఒకప్పుడు కనిపించేది కానీ ఇప్పుడు ఏజెన్సీ ప్రాంతం మొత్తం మైనింగ్ మాఫియా కన్ను పడి వారి లాభర్జన కోసం కొండల్ని పిండి చేసి పకృతిని మొత్తం సర్వనాశనం చేస్తున్నారు. కొంతమంది అధికారులు ప్రజా ప్రతినిధులు మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి అమాయకపు గిరిజనులకు మాయ మాటలు చెప్పి జీవితాలను వారి సంపదను నాశనం చేస్తున్నారు.నివాస ప్రాంతాలకు దగ్గరలో మాత్రమే రెవెన్యూ భూములు ఉండడం మిగిలిన ప్రాంతమంతా అటవీ శాఖ పరిధిలో ఉండటం వలన అమాయక గిరిజనులను మోసం చేసి క్వారీ అనుమతులను తీసుకొని అనుమతులకు మించి గ్రామాలకు దగ్గరలో బ్లాస్టింగ్లు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మితిమీరిన బ్లాస్టింగ్ల వలన ప్రజల పంట పొలాలు,తోటల్లోకి పెద్ద పెద్ద బండ రాళ్లు పడి పంటలు సర్వనాశనం అవ్వడమే కాకుండా బ్లాస్టింగ్ వలన వస్తున్న దుమ్ము ధూళి వల్లనా చుట్టుపక్క ప్రాంతాల పంట పొలాల దిగుబడి తగ్గడంతో పాటు దాని నుండి వచ్చిన దుమ్ము ధూళి ప్రజలు పీల్చి అనేక రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలు పాలవుతూ ఆస్పత్రులు చేరుతున్న సంఘటనలు అనేకం. దీంతో దేవరపల్లి క్వారీ నిలిపేయాలని గత కొంతకాలంగా చుట్టుపక్కల ఊర్లోలు క్వారీ కి వెళ్ళే దారిలో రోడ్డుకి అడ్డంగా పెద్ద పెద్ద రాళ్ళు పెట్టి ఆందోళన చేస్తున్నారు.అయిన అధికార్లు గాని క్వారీ యాజమాన్యం గాని పట్టించు కాకుండా రాళ్లు తొలగించి యదావిధిగా తవ్వకాలు చేస్తున్నారు.భారీ బ్లాస్టింగ్ వలన భూమంతా కన్పించి చుట్టుపక్క ప్రాంతాల గృహాలు పగలు రావడమే కాకుండా ఆ అదురికి ఇళ్లల్లో సామాన్లు మనుషులపై పడి వారికి దెబ్బలు తగిలే పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరుకు అతి సమీపంలో ఉన్నటువంటి దేవరపల్లి నల్లరాయి క్వారీలో అనుమతులకు మించి చాలా ఏళ్లుగా బ్లాస్టింగ్ లు చేయడం వలన కురిడమెట్ట, కొత్తబు, దేవరపల్లి, నేరోడివలస,పనసపల్లి గ్రామస్తులుపంట పొలాలు, ఆస్తులు ధ్వంసం అవుతున్నాయని






పసి పిల్లలు, గర్భిణీలు ప్రాణాలు పోయాయని, సుమారుగా నాలుగు నెలల క్రితం పనులు నిలుపుదల చేయాలని భారీ ఆందోళన చేశారు. దీంతో కొంతకాలం గప్చిప్ గా ఉన్న మైనింగ్ మాఫియా తిరిగి కొంతమంది ప్రజా ప్రతినిధులు,అధికారుల అండదండలతో సమీప గ్రామ ప్రజలపై ఒత్తిడి తీసుకువచ్చి వారి కార్యక్రమాలను మరల యధావిధిగా కొనసాగించడం ప్రారంభించారు. దీనిలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు మైనింగ్ మాఫియా మధ్య భారీ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లుగా విశ్వాసనియా సమాచారం. దీనివలన గతంలో జరిగిన సమస్యలుమరల పునరువృతం అయ్యాయాన్ని చెప్పడానికి శనివారం రాత్రి సుమారుగా 120 అడుగుల లోతులో జిలిటన్ టీక్స్ తో, భారీ బ్లాస్టింగ్ చేయడం వలన సమీప ప్రాంత పంట పొలాల్లోకి పెద్ద పెద్ద రాళ్లు పడి పంట పొలాలు సర్వనాశనమయ్యాయి. అంతేకాదు ఇల్లు గోడలు బీటలు వాళ్ళింది. పెద్ద పెద్ద యంత్రాలు ఉపయోగించడంతో చిన్నపిల్లలు,బాలింతలు, గర్భవతులు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా పట్టించు కొన్న పాపాన లేదని ఆవేదన చెందుతున్నారు. బ్లాస్టింగ్ శబ్దం వలన భయాందోళనలకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మైనింగ్ అధికారులు చొరవ తీసుకొని అక్రమ బ్లాస్టింగ్ లో నిలుపుదల చేయాలని, అనుమతికి మించిబ్లాస్టింగ్లు నిర్వహిస్తున్న వారిపైచర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు. ఈ ఒక్కచోటే కాకుండా గూడా, కొట్నాపల్లిక్వారీల పరిసర ప్రాంత ప్రజలు ఇటువంటి అక్రమ మైనింగ్ లపై ఎన్నోసార్లు ఆందోళనలు చేసినప్పటికీ అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం మైనింగ్ మాఫియాలతో చేతులు కలపడం ఈ ప్రాంత ప్రజలకు వారు చేస్తున్న అన్యాయమే అవుతుందని గిరిజన మేధావి వర్గాలు, ప్రజా సంఘ నాయకులువాపోతున్నారు. అక్రమ నల్ల రాయి క్వారీలపై మైనింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకొంటారో లేదో వేచించుద్దాం.

## బోర్డు మీద ఉన్న రేట్లు కంటే... ఎక్కువ రేట్లకు అమ్మకం

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 09సూర్య న్యూస్** కాకినాడ గాంధీనగర్ రైతుబజార్ లో ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు కూరగాయలు, ఆకుకూరలు, అమ్మకుండా వారికి నచ్చిన



రేట్లకు అమ్ముతూ కొనుగోలుదారులను మోసం చేస్తున్న కూరగాయల వ్యాపారస్తులు. గాంధీనగర్ రైతు బజార్ మార్కెట్లోబోర్డు మీద ఉన్న రేట్లకు వారు అమ్మే రేటుకి ఎక్కడా పొంతన లేకుండా ఉందని కొనుగోదారులు వాపోతున్నారు. ఆదివారం కూరగాయల ధరలు చిక్కుడుకాయలు కిలో ధర 30 రూపాయలు ఉండగా 40 రూపాయలు చొప్పున, బీన్స్ గింజలు కిలో 96 రూపాయలు ఉండగా పావు కిలో 30 రూపాయలు చొప్పున కిలో 120 రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారని. అలాగే ఆకుకూరలకు సంబంధించి ప్రభుత్వం కిలో తూకంలో ధరలు నిర్ణయించారు. అలాంటప్పుడు ఆకుకూరలు అమ్మే వ్యాపారస్తులు ఏ ఒక్కరి దగ్గరైనా తూకం తుయ్యడానికి కాటాలు లేకపోవడం విశేషం. ఆకుకూరలలో కొత్తిమీరు కిలో ధర 60 రూపాయలు నిర్ణయించగా, ఆకుకూరలకు సంబంధించిన రేట్లను కొనుగోలుదారులు తెలుసుకునేందుకు ఎలాంటి బోర్డులు లేకపోవడం వలన అక్కడ అమ్ముతున్న వ్యాపారస్తులు చిన్న చిన్న కట్టలుగా కట్టి ఎక్కువ రేట్లకు ఆకుకూరలను సొమ్ములు చేసుకుంటున్నారని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్లో జరుగుతున్న ఈ సమస్యలపై అక్కడున్న అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన వ్యాపారస్తులు పనితీరు మారడం లేదని అడిగితే ఒక రేటు అడగకపోతే మరొక రేటు చొప్పున కూరగాయలు ఆకుకూరలు అమ్ముకుని సొమ్ములు చేసుకుంటున్నారు అంటూ కొనుగోలుదారులు వాపోతున్నారు. వీరిపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఆడింది ఆటగా పాడింది పాటగా ఉందని ఎవరైనా నిలదీసి అడిగితే పొరపాటున ఈ విధంగా జరిగిందని సర్దుకుంటున్నారు. ఒకవేళ ఎవరైనా గట్టిగా అడవులు చేస్తే అందరూ ఏకమై గొడవకు దిగుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మోసం చేస్తూ సొమ్ములు చేసుకుంటున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని కొనుగోలుదారులు కోరుతున్నారు.

## యువత బలవన్మరణాల బాధ్యత పాలకులదే..

**బీఎస్పీ జిల్లా ఇన్చార్జీ తడికల శివకుమార్.**

**చర్ల డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** యువతి, యువకుల బలవన్మరణాలకు పాలకులు బాధ్యత తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ జిల్లా ఇన్చార్జీ తడికల శివకుమార్ డిమాండ్ చేశారు.



కామారంలో కలిగే శారీరక మార్పులు, మానసిక అవరివ కృత కారణంగా 'ప్రేమ' అనే తాత్కాలిక భ్రాంతికి లోనై యువత హత్యలకు, బలవణ్మరణాలకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుండి శరీరంలో వస్తున్న మార్పులు, మానసికంగా యువతి, యువకులు అర్థం చేసుకుని ధైర్యంగా, స్థైర్యంగా ముందుకు సాగేందుకు ప్రాథమికోన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాల విద్య స్థాయిలోనే మంచి బాటలు వెయ్యలన్నారు. ఇందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రిటైర్డ్ జడ్జిలు, న్యాయవాదులు, మానసిక వైద్య నిపుణులు, పోలీసుల ఆధ్వర్యంలో కమిటీ వేసి ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో కాన్సిలింగ్ సెమినార్లు నిర్వహించాలన్నారు. ప్రభుత్వాల అలసత్వం వల్ల కౌమార దశని సరిగా అర్థం చేసుకోలేని యువత బలవణ్మరణాలకు, హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చర్లలో వరుసగా నమోదవుతున్న యువతీ యువకుల మరణాలు అందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయని తక్షణమే విద్యా సంస్థల్లో కౌన్సిలింగ్ ఏర్పాటుచేసి భావి భారత యువ శక్తిని కాపాడుకోవాలని కోరారు.

## ఖుర్అన్ కంటస్థ ప్రతిభ పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన హనీజా తహసీన్

**గుంతకల్లు డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** పట్టణంలోనీ స్థానిక ఈద్గా ఫంక్షన్ హాలు నందు యునైటెడ్ ఫోరం,ఫర్ క్యూర్ అనిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఖురాన్ రిలేషన్స్ మరియు మెమొరేషన్ కాంపిటీషన్ లో, గుంతకల్లు పట్టణంలో స్థానిక చందమామ స్కూల్లో చదువుతున్న




రసూల్ రిటైర్డ్ ఓఎస్ సీనియర్ డిపిఓ ఆఫీస్ మనవరాలైన హనీజా తహసీన్ రెండో బహుమతి గెలుపొందినది.ఈ సందర్భంగా జడ్జి,కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో బహుమతి పొందిన విద్యార్థికి అవార్డు ప్రధానం చేసి, చిన్న వయసులోనే చాలా తెలివితేటలతో అవార్డు పొందిన పాపను అభినందిస్తూ, మునుముందుకు ఇంకా పెద్దపెద్ద అవార్డులు అందుకొని ఉన్నత శిఖరాలను అవలంబించాలని కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కమిటీ మెంబర్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూ సంబంధిత సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**మచిలీపట్నం డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు పేర్కొన్నారు.మోపిదేవి మండలంలోని కొక్కిలిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ రాంబాబు అధ్యక్షతన రెవిన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, మండల సర్వేయర్ రామకృష్ణలు పాల్గొని, గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు దోహదపడతాయని ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీవిద్య తెలిపారు.గత ఎన్నో సంవత్సరాల నుంచి పరిష్కారం కాని పలు సమస్యలను రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామానికి చెందిన మత్తి కృష్ణారావు 2016 వ సంవత్సరంలో కరకట్ట ఆధునికీకరణ పనులలో నష్టపోయిన తన భూమికి




సంబంధించిన నగదు నేటి వరకు తనకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేమని అధికారులను ప్రశ్నిస్తుంటే వేరే రైతుల ఖాతాల్లోకి వెళ్లాయని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారంటూ వాపోయారు. అధికారులు మారుతున్నారే గాని తనకు నష్టపరిహారం అందడం లేదని అధికారుల తీరుపై రైతు కృష్ణారావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి జోగి ప్రవీణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, కార్యదర్శి వాకా రవికుమార్, దేవాదాయ శాఖ సిబ్బంది విష్ణుభట్ల రమణ, గ్రామ రెవెన్యూ అధికారి కళ్లేపల్లి వరప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.


EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలో అభ్యర్థి


**బొర్రా గోపీ మూర్తి కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైయ్యారు**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 09సూర్య న్యూస్:** తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలో అభ్యర్థి బొర్రా గోపీ మూర్తి అవసరమైన కోటాకు





మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైయ్యారు. సోమవారం స్థానిక జెఎన్టియూ కాకినాడ ప్రాంగణలోని డా.బిఆర్ అంబేత్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ ఎన్నిక ఓట్ల



BYE ELECTIONS TO ANDHRA PRADESH LEGISLATIVE CONSTITUENCY
EAST-WEST GODAVARI TEACHERS' CONSTITUENCY-2024
CANDIDATE WISE DISTRIBUTION OF VALID VOTES
Round No : FINAL

| Sl. No. | Name of the Candidates | No. of Votes secured | Total |
|---|---|---|---|
| 1 | Gandham Narayana Rao | 5259 | 5259 |
| 2 | Deepak Pulugu | 102 | 102 |
| 3 | Dr. Nageswararao Kavala | 73 | 73 |
| 4 | Namana Venkata Lakshmi (Villa Lakshmi) | 81 | 81 |
| 5 | Borra Gopi Murthy | 9165 | 9165 |
| | TOTAL VALID VOTES: | 14680 | 14680 |
| | Invalid | 814 | 814 |
| | Total | 15494 | 15494 |

లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 14 టేబుళ్లపై ఉదయం 8 గంటలకు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మద్యాహ్నం 1 గంటకే పూర్తయింది. ఈ ఎన్నికలో మొత్తం పోలైన 15,494 ఓట్ల లెక్కింపులో 814 చెల్లని ఓట్లు పోనూ మిగిలిన 14,680 వాలిడ్ ఓట్లలో బొర్రా గోపీమూర్తి కి 9,165 ఓట్లు తొలి రౌండ్ లోనే లభించాయి. ఈ ఎన్నికలో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణరావు కు 5,259, దీపక్ పులుగు కు 102, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి) కి 81, డా.నాగేశ్వరరావు కవల కు 73 ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా నిర్ధేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, దీనిని మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిలైల్డ్ కౌంటింగ్ లోనే 9,165 ఓట్లు లభించడంతో, ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, కాకినాడ ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు.నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మీడియా తో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీ గా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. దేశ ప్రగతిలో విద్యారంగ ప్రాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేసారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణ లపై సమగ్ర నివేదిక

**సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు భూముల వర్గీకరణ పై నివేదిక అందజేయాలి: కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 09సూర్య న్యూస్:** సోమవారం సాయంత్రం కలెక్టరు ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన



గార్గ్ లతో కలిసి పట్టణ ప్రాంతంలోని అన్యాక్రాంతం భూముల పై సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆక్రమణలకు సంబంధించిన భూముల గుర్తింపు సమగ్ర వివరాలు అందచేయాలని పేర్కొన్నారు. గోపాలనగర్ పుంత పట్టాలు , ఇందిరా నగర్ 45 వ వార్డు ఇరిగేషన్ స్థలం పట్టాలు , 46 వ వార్డు శానిటోరియం పట్టాలు, సర్వే నెంబర్ 43/1, 43/2 , 47/1 , 48/2 లలో డంపింగ్ యార్డ్ లకు చెందిన ఆక్రమణల గుర్తింపు, పట్టాలు సర్వే, రెవెన్యు రికార్డుల ప్రకారం హక్కులు కలిగివున్నది లేనిది అధ్యయనం చేసి నివేదిక అందజేయాల్సి ఉందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి రెవెన్యు రికార్డులను పరిశీలించడం భూమి యొక్క వర్గీకరణ తో కూడి సమగ్ర వివరాలు అందచేయాలని పేర్కొన్నారు. నిబంధనలు ప్రకారం బండి దారి, కాలుదారి ఉన్నాయో నిర్ధారణ చేయాలన్నారు. ఆర్ వో ఆర్, 22 ఏ రికార్డులను పరిశీలించడం ద్వారా నివేదిక అందజేయాలన్నారు. వీటికి సంబందించి ఎటువంటి ఆటంకం లేని వాటికీ మినహాయింపులు కల్పించడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఆక్రమణలను తొలగించడం ద్వారా అర్హులైన వారికీ వేరొక చోట స్థల కేటాయింపు లేదా ఇంటి కేటాయింపు కోసం మునిసిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఆర్ ఎం సి టౌన్ ప్లానర్ ఆర్. కోటయ్య, కలక్టరేట్ ఏ వో మహ్మద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి నందు డాక్టర్ ఇందిరాప్రియదర్శిని మెడికల్ ఆఫీసర్ సమక్షంలో హై రిస్క్



గర్భవతులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇక్కడికి వచ్చిన ప్రతి గర్భవతికి రక్తపరీక్ష, బీపీ పరీక్ష, ఎత్తు, బరువు పరీక్ష నిర్వహించడం జరిగింది. రక్తహీనతలో ఉన్న గర్భవతులకు ఐరన్ సు క్రోజ్ ఎక్కించడం, అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ లు రాసివ్వడం, ఇంకా అవసరమైన యడల ప్రభుత్వ ఆసుపత్రి జి జి హెచ్ అనంతపురం కి పంపించడం జరుగుతుంది. ఆ తరువాత ఫాలో అప్ చేయడం జరుగుతుంది.ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, కాల్షియం మాత్రలు ఇవ్వడం జరిగింది. ప్రతి నెల 9 వ తేదీన కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు పరీక్షల నిమిత్తం వచ్చు గర్భవతులందరికి మాజీ సర్పంచ్ గారైన భీమిరెడ్డి బాలనాగిరెడ్డి ఉచిత భోజనం వసతి కల్పించు చున్నారు. వారికి ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి, వారి సిబ్బంది అన్నదాతలకు కృతజ్ఞతలు తెలియజేసినారు.ఆరోగ్య విద్యా బోధకురాలు పర్వీన్ ఇక్కడికి వచ్చిన గర్భవతులందరికి లింగ వివక్షత పై అవగాహన మరియు 18 సంవత్సరాలు నిండక మునుపే గర్భవతులు అయిన యెడల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందని చెప్పడం జరిగింది. సిహెచ్ఓటి మోహనబాబు సూపెర్వైసర్ శ్రీదేవి అవసరమైన గర్భవతులకు పోషకాహారం పై కౌన్సిలింగ్, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్యామల స్టాఫ్ నర్సు, శ్రీధర్ ఫార్మాసిస్ట్, ఎల్ టి కరుణాకర్, వెంకటేష్ రాజేంద్ర , ఎమ్ యల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశాలు అందరూ హాజరు కావడం జరిగింది.

# 45 రోజుల్లో భూ సమస్యల అర్జీలకు పరిష్కారం


**జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ**

**దొరసానిపల్లిలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి**

**భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు...ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపొద్దు..అధికారులతో మంత్రి**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** ప్రజల భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 45 రోజుల్లో వినతులకు పరివష్కారాలు చూపుతామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ పిలుపునిచ్చారు ప్రొద్దుటూరు నియోజక వర్గం దొరసానిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవితమ్మ ప్రజల నుండి వినతులను స్వీకరించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయని అన్నారు.. కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకున్నారంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఐదు నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80 వేల వరకు భూ సమస్యలపైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించార న్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం చూపొద్దని అధికారులకు మంత్రి ఆదేశించారు. కార్యాలయాలకు వచ్చే సందర్శకులతో దురుసుగా ప్రవర్తించొద్దని మంత్రి సవిత స్పష్టంచేశారు.




**అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం..** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ఐదు నెలల కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందన్నారు. ఒకవైపు పల్లె పండుగ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. 5 ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న మాట మీద నిలబడి, మెగా డీఎస్సీ నిర్వహణకు సీఎం చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుదారులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

**నేతన్నల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు..** రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకురాడానికి సీఎం చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నాయరని మంత్రి సవిత తెలిపారు. 5 నెలల కాలంలో 5 సార్లు చేనేతపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారన్నారు. 10 వేల కోట్ల పెట్టుబడులతో నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొస్తున్నామన్నారు. మైలవరంలో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వృద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. నేతన్నలకు ఆరోగ్య బీమా పథకం అందజేయబోతున్నామన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం మేర జీఎస్టీ రియింబెర్స్ మెంట్ ఇవ్వబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు విక్రయించడానికి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రాబు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మికుల్లో ఏర్పడిందని మంత్రి తెలిపారు. బీసీల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల జరిగిన బడ్జెట్ లో భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. బీసీ యువతకు ఉపాధి కల్పనకు 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయనున్నామన్నారు.


**మాది మంచి ప్రభుత్వం..** అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని తెలిపారు. పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, ఉచిత ఇసుక అందజేస్తున్నామని, పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. భూ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాప్రతినిదులు, అధికారులంతా ప్రజల ముంగిటకు వెళు న్నామని, తమది మంచి ప్రభుత్వమని మంత్రి సవిత తెలిపారు. స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి పాటు బడుతున్నారన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలలో అధిక శాతం భూ సమస్యలు ఉండడం చేత..వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ సువర్ణావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు జేసి అదితి సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో ఈ నెల ఆరవ తేదీ నుండి అన్ని మండలాల్లో ఈ రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వచ్చే అర్జీలలో దాదాపు 70 శాతం భూ సమస్యలే ఉన్నాయన్నారు. తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని ప్రజలనుద్దేశించి అన్నారు. కార్యక్రమంలో చివరగా వారు అర్జీలను స్వీకరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఆర్డీవో సాయిశ్రీ, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ, అటవీ, దేవాదాయశాఖ అధికారులు, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు,టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆదికవి నన్నయ యూనివర్సిటీలో తొలిసారిగా**

# యూనివర్సిటీలో అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు

**బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ వై శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /రాజానగరం డిసెంబర్ 09 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కం యూనివర్సిటీ జట్టు ఎంపికలు ఈనెల 13 14



తేదీల్లో రాజమహేంద్రవరంలోని యూనివర్సిటీ క్యాంపస్ లో నిర్వహిస్తున్నామని ఉపకులపతి ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ జి సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ చరిత్రలో తొలిసారిగా ఈ పోటీలను క్యాంపస్ లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ టోర్నమెంట్ ఉభయ గోదావరి జిల్లాలోని కళాశాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు 30 మంది జడ్జెస్ పాల్గొన్న ఉన్నారని పేర్కొన్నారు. రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ వంటి మూడు విభాగాల్లో మొత్తం 24 ఈవెంట్స్ లో పురుషులు మహిళలకు ఈ పోటీలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

**భారీ వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా**

# వరి,పొగాకు పంటకోతలను వాయిదా వేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి**

**కర్నూలు డిసెంబర్0 8సూర్య న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఈనెల 11 మరియు 12వ తేదీలలో దక్షిణ కోస్తా మరియు రాయలసీమ జిల్లాలకు మోస్తరు నుండి భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో జిల్లాలో వరి మరియు పొగాకు పంట సాగు చేసిన రైతులు పంటకోతలను వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి సూచించారు.. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఆమె ఒక ప్రకటన జారీ చేశారు.పంట కోత పూర్తి అయిన రైతులు ధాన్యం రాశులను సురక్షిత ప్రాంతంలో భద్రపరచుకోవాలని, వీలుపడని రైతులు ధాన్యం రాశులను పూర్తిగా కప్పి ఉంచుకోవాలని ఆమె సూచించారు . ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే ఎకరానికి 25 కేజీల ఉప్పును వరిపన్నెల పై చల్లినచో నష్ట శాతాన్ని తగ్గించుకోవచ్చన్నారు.. జిల్లా మార్కెటింగ్ సహకార సంస్థ వారు 18ల24 సైజు గల టార్పాలిన్ పట్టాలను ఒకటి రూ.1600/- చొప్పున జిల్లాలోని ఎమ్మిగనూరు కర్నూలు,డోన్, పత్తికొండ, దేవనకొండ, ఆలూరు తదితర శాఖల యందు అందుబాటులో ఉంచడమైనదని, అవసరమైన రైతు సోదరులు కొనుగోలు చేసి పంటలను కాపాడుకొనవలసినదిగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ తరపున రైతు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు .

# ఘనంగా మిర్యాలగూడలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 09 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రధాత తల్లి సోనియమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాజీవ్ భవన్ లో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పాలు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ నిస్వార్ధంగా ఈ దేశానికి చేసిన సేవలు అమోఘమైనవని సోనియా గాంధీ రాజీవ్ గాంధీ మరణానికి ముందు ఒక సాధారణ గృహిణి లా కేవలం రాజీవ్ గాంధీ కి భార్యగా మాత్రమే మన దేశ ప్రజలకు తెలుసునని రాజీవ్ గాంధీ మరణం తర్వాత మారినటువంటి రాజకీయ పరిస్థితుల వలన ప్రధానిగా పీవీ నరసింహారావు కావడం ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నానాటికి బలహీనం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టి భారతదేశ రాజకీయాలలోకి రాక తప్పలేదు బిజెపి లాంటి మతతత్వ పార్టీలు సోనియాగాంధీ విదేశీ మహిళగా ఆమెను అవమానపరిచిన నేపథ్యంలో ఆమె ప్రధానమంత్రి పదవిని సునాయాసంగా వదిలి ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసి క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగారు అప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి శరవేగంగా మారుతున్న రాజకీయాలను అర్థం చేసుకొని ఆమె క్రియాశీలక పాత్రను పోషించి యూపీఏ ని స్థాపించి యూపీఏ చైర్మన్గా దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లి ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గారిని ప్రధానమంత్రిని చేసి వారికి దశ దిశా నిర్దేశం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది భారతదేశాన్ని ఆర్థిక మాంద్యం నుండి కాపాడి ప్రపంచంలోనే



భారతదేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదటానికి మన్మోహన్ సింగ్ పాలనాదక్షిత సోనియాగాంధీ ముందుచూపు ఎంత దోహదం చేశాయని 2009 కాలంలో అమెరికా లాంటి పెద్ద పెద్ద దేశాలు కూడా ఆర్థిక మంద్యంలో చిక్కుకోగా మన దేశం మాత్రం సురక్షితంగా ఉందని డాక్టర్ అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్నప్పుడు 123 అను ఒప్పందాన్ని తీసుకొస్తే బిజెపి, యూపీఏ భాగస్వామ్య పార్టీలైన వామపక్షాలు వ్యతిరేకించినప్పటికీ ఆ ఒప్పందం జరగడంలో సోనియా కీలకపాత్రను పోషించి భారతదేశాన్ని అను శక్తి రంగంలో కీలకంగా నిలబెట్టిన ఘనత మన సోనియా గాంధీదని అన్నారు.అదేవిధంగా తెలంగాణ సాధన విషయంలో ఆమె తన జన్మదినం రోజు ప్రకటించినటువంటి ప్రత్యేక తెలంగాణ హామీని నెరవేర్చి ఆమె మాట నిలబెట్టుకోవడం ఆమె గొప్పతనానికి నిదర్శనమని తల్లి సోనియా గాంధీకి ఆమె జన్మదినం రోజున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమెకు ఒక గిఫ్ట్ ఇచ్చామని ఆనాడు 65 వేలకోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణను సోనియా గాంధీ గారి ఇస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ వైన్స్ టెండర్ల డబ్బులను, ఔటర్ రింగ్ రోడ్, ఉద్యోగస్తుల జిపిఎఫ్ డబ్బులు లాంటివి ఎన్నో రకాలుగా 7.30 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చి తెలంగాణను దివాలా తీయించిన ముఖ్యమంత్రిగా కెసిఆర్ దివాళి కోరుతనాన్ని చూయించారని అప్పుల తెలంగాణను చేతబట్టిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు, అసలు కట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, గ్యాస్ సిలిండర్లకు 500 రూపాయలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్య, ఉపాధి, వైద్య, రంగాలపై దృష్టి సారిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ బీసీ కులగలను చేపట్టి తెలంగాణను ముందంజలో ఉంచారని అందుకు మేమంతా సంతోషిస్తున్నా మని వారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి ,పొదిల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, పగిడి రామలింగ య్య, మహబూబ్ అలీ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, అధ్య క్షుడు ఆరిఫ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హజార్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచు లు, వివిధ వార్డ్ ఇన్చార్జిలు, యువజన కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ వివిధ వార్డులు, గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 10 డిసెంబర్, 2024

# వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్** కాకినాడ ట్రినిటి హాస్పిటల్,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు



ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్ రిక్కిగూటం డాక్టర్. సుభద్ర పేర్కొన్నారు.కాకినాడ ట్రినిటి హాస్పిటల్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజులపాటు వివిధ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్ బ్రదర్ జాన్ రిక్కిగూటం, డాక్టర్ సుభద్ర పేర్కొన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండల చీడగ గ్రామంలో గల బైబిల్ మిషన్ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తూరంగి సెంట్ మార్ఫ్స్నర్, మూలపేట ఉప్పాడ మూలపేట గ్రామం, అమలాపురం సెయింట్ అమలాపురం సెంట్ లూథరన్ చర్చి, జిల్లా ఎస్పీ కార్యాలయం, నర్సీపట్నంతో పాటు పలు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హాసిని డెంటల్ క్లినిక్, దృష్టి కంటి ఆస్పత్రిలో పేద ప్రజలకు దంత, కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మై రామచంద్ర, కంటి వైద్య నిపుణులు మాధురి,డాక్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం కార్యక్రమంలో 28 అర్జీల స్వీకరణ:జిల్లా ఎస్పీ డి. నరసింహా

**రాజమహేంద్రవరం సిటీ డిసెంబర్ 09 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్



సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్ర మాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలుతీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.

# ఆక్రమణల చేరలో అరవైశ్య సత్రం..!

**తొలగించి స్వాధీనం చెయ్యాలని కలెక్టర్ కు పిర్యాదు**

**కృష్ణా బ్యూరో బంటుమిల్లి డిసెంబర్ 09 సూర్య న్యూస్ :** మండల కేంద్రం బంటుమిల్లిలో 8 దశాబ్దాల క్రితమే అంటే స్వాతంత్రంకు పూర్వమే మామిడి సూరయ్య, కనగర్ల బాపన్న



లా దాత్రుత్వంలో బాటసారుల, దూర ప్రాంత వాసుల ఆకలి దప్పులు, బడలికలు తీర్చేందుకు మహెూన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన, విశ్రాంతి సత్రం బ్రిటిష్ వాళ్ళ హయాంలో సైతం ఎంతోమంది ఆకలి తీర్చి విదేశీయుల మన్ననలు సైతం పొంది ప్రస్తుతం గత వైసీపీ నాయకుల పాలనలో స్వదేశీ నాయకుల కన్నుపడి ఆక్రమణలకు గురి అయ్యింది. విదేశీ పాలనలో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో " ఎట్టి పరిస్థితుల్లో ఎవ్వరికీ తాకట్టు గాని అమ్మకం గాని దానం గాని చెయ్యకూడదని రాయించిన దస్తావేజు లకు స్వదేశీ నాయకుల పాలనలో కొత్త డాక్యుమెంట్లు రావడం, సత్రం స్థానిక వైసీపీ నాయకుల చేతుల్లోకి పోవడం జరిగిందని. ఇందులో మండల అధికారుల పాత్ర కూడా ఉందని అప్పుడు రాజన్న రాజ్యంలో ( రాజారెడ్డి రాజ్యాంగం కనుక ) యిప్పుడు చంద్రన్న పాలనలో ఐన అక్రమణల్లో ఉన్న ఆర్యవైశ్య సత్రం సంకెళ్లు తెంచాలని కోరుతూ సోమవారం మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ బాలాజీ ఐఏఎస్ కు మొరపెట్టుకున్నారు. ఎంతోమంది ఆకలి దప్పికలు తీర్చిన ఆర్య వైశ్య సత్రం నేడు అసాంగిక శక్తులకు నిలయంగా మారిందని, యిప్పటికైనా అధికారులు స్పందించాలని పిర్యాదు చేశారు. పిర్యాదు చేసిన వారు సుజ్ఞానం నాగేశ్వరావు ( బాషు ), దేవత రంఘూనాయకుల గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సుజాతనగర్ పోలీసుల దాడి

**6880/- రూపాయలు, 2 ద్విచక్ర వాహనాలు, 3 సెల్ ఫోన్స్ స్వాదీనం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్** : సుజాతనగర్ మండలంలోని గోపతండం గ్రామశివారు లో పత్తి చేనులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సుజాతనగర్ పోలీసులు రైడ్ చేయగా నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6880/- రూపాయలు, 3 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.
**పేకాట ఆడిన వారి వివరాలు:-** 1, నున్సావత్ అశోక్ 2, గుగులోతు వినోద్ 3, మాలోత్ రాకేష్ 4, భూక్య భావ్ సింగ్ 5, భూక్య సాయికుమార్ ( పరారీ లో ఉన్నాడు)
పై వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుజాతనగర్ మండలం ప్రజలకు తెలియజేయునది గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే 8712682037 కు సమాచారం అందించాలని తెలియచేస్తున్నాం. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. ఈ రైడ్ లో సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సంఘం ఓటర్ జాబితాలో అవకతవకలు

**సరి చేయాలంటూ ప్రజా సమస్యల వేదికలో వినతి పత్రం**

**అందజేసిన బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు**

**కావలి డిసెంబర్ 9సుర్య న్యూస్ :** బోగోలు మండలం చెరువు నీటి సంఘం ఓటర్ జాబితాలో అవకతవకలు ఉన్నాయని ఈ మేరకు పూర్తి ఆధారాలతో బోగోలు తహసిల్దార్ వారికి అర్జీ ఇవ్వడం జరిగిందని తదుపరి ఇదే విషయమై జిల్లా కలెక్టర్ వారికి ప్రజా విజ్ఞప్తుల వేదికలో అర్జీ సమర్పించడం జరిగిందని అయితే వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని త్వరలో వాటిపై ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సరి చేయాలంటూ కావలి నియోజకవర్గం లోని ప్రజా విజ్ఞప్తుల వేదిక కార్యక్రమంలో సోమవారం బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోగోలు మండలంలో కి మార్పులు చేయుటకు ఇచ్చిన అర్జీ లో కొన్నిటిని మాత్రమే తప్పులను సరి చేశారని పూర్తిస్థాయిలో చేయలేదని చెప్పారు సర్వే నెంబర్ 95 (3) లో పర్వతాల ప్రమీలమ్మ రిజిస్ట్రేషన్ ద్వారా తమ భూమిని పులి వెంకయ్య జాజుల హరీష్ అనువారికి అమ్మ వేయడం జరిగిందని దీనికి సంబంధించి ఓటర్ల లిస్టులో పర్వతాల ప్రమీలమ్మ మరియు కొన్న వారి పేరులు ఉన్నాయని వాటికి సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంటులో సహా తహసీదర్ కి సమర్పించడం అయినదని చెప్పారు. కానీ పర్వతాల ప్రమీలమ్మను తొలగించ లేదు అని అన్నారు .అదేవిధంగా సర్వే నెంబర్ 193 108 సర్వే నెంబర్లలో సంబంధించి వీరాల శ్రీనివాసులు వీసాల సావిత్రమ్మ తమ భూమిని చాకిచెర్ల సుధాకర్ బాబుకు



రిజిస్ట్రేషన్ ద్వారా అమ్మి ఉన్నారని దానిలో అమ్మిన వారి పేర్లను బదులుగా ఉన్న వారి పేర్లను చేర్చారని చెప్పారు. అయితే పేర్లు చేర్చమని అర్జీ ఇచ్చామని కానీ ఎటువంటి మార్పు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 156 1 (1)లో సర్వే నంబర్ 100 (1)లో ఒకటిలో గంగాడి కామయ్య పేరు ఉన్నదని ,ఈయన మరణించారని.. ఆయన భార్య సరోజనమ్మ కూడా మరణించారని చెప్పారు. దీనికి సంబంధించి ఆయన ఏకైక కుమారుడు మల్లికార్జునుని ఓటరు జాబితాలో చేర్చమని పూర్తి ఆధారాలతో సర్టిఫికెట్లు అందజేసిన, సదరు భూమిని ఓటర్ జాబితాలో చేర్చలేదని చెప్పారు. అదేవిధంగా సర్వే నంబర్ 64 లో పత్రి వెంకయ్య



మరణించారని ఆయన భార్య పత్రి బుజ్జమును వారి డెత్ సర్టిఫికెట్ సహా అర్జీ సమర్పించి ఉన్నారని కానీ వారి ఓటు చేర్చలేదని చెప్పారు. ఈ విధంగా అనేక తప్పులు ఓటరు జాబితాలో ఉన్నాయని వాటిని త్వరితగతిన సమగ్రంగా విచారణ చేసి ఓటరు జాబితాలో ఉన్న ఒకతవకలను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో నీటి సంఘం ఎలక్షన్ ను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవకతవకలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు బోగోలు మండలం నాయకులు రైతులు వినతి పత్రం అందజేశారు.

# రేషన్ బియ్యం తరలించేవారిపై కఠిన చట్టాలు ఉపయోగించాలి

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి**

**కావలి డిసెంబర్ 09 సుర్య న్యూస్ :** రేషన్ బియ్యం తరలించేవారిపై కఠిన చట్టాలు ఉపయోగించాలని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు.



సోమవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్డిఓకి వినత పత్రం అందచేసారు. ఈ సందర్భంగా దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ జిల్లాలో కావలికేంద్రంగా పెద్దపెద్దరైస్ మిల్లులు ఉన్నాయన్నారు. రైస్ మిల్లర్లు కొందరు చుట్టుపక్కల 4నియోజకవర్గాలలో బియ్యం సేకరించి బియ్యం లారీల ద్వారా కృష్ణపట్నంకు తరలిస్తున్నారని తెలియచేసారు. ఈబియ్యం ఇతరదేశాలలో మంచిగిరాకి ఉందని అక్కడ 100రూపాయిలదాకా ధర ఉందని తెలిపారు. మన బియ్యానికి ఇతర దేశాలలో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఇక్కడ అక్రమ దారులు ఎర్రచందనం దొంగిలించినట్లుగా సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్, కొందరు డీలర్లు బియ్యం అక్రమదారులతో మిలాఖత్అయ్యి రేషన్ బియ్యం తరలించుకొని పోయి కోట్ల రూపాయిలు గడిస్తున్నారని తెలిపారు. పట్టుకొన్న వాహనాలను పోలీసులు సీజ్ చేసిన వాహనాలను మళ్ళీ ఇవ్వకుండా చేయాలని పట్టుకొన్న వాహనం ఇక రాదని తెలియాలన్నారు. ఆ విధంగా కఠినచట్టాలను ప్రయోగించాలని తెలిపారు. ఏ మిల్లులో రేషన్‌బియ్యం దొరికితే ఆమిల్లు జప్తు చేయాలని తరచుగా అధికారులుదాడులు జరపాలని తెలిపారు. కఠిన చట్టాలు ప్రయోగిస్తే తప్ప ఈదందా ఆగదని తెలియచేసారు. ఈకార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ఆలూరి బ్రహ్మయ్య, కందిపట్లరామదాసు, చెరుకూరి జనార్ధన్ అనేక మంది పాల్గొన్నారు.

# నాటక రంగ కళాకారుడు మృతి



**హొళగుంద డిసెంబర్ 09సూర్య న్యూస్ :** కన్నడ నాటక రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పెంపొందించుకొని ఎందరో కళాకారులకు ఆదర్శంగా నిలిచిన మండల పరిధిలోని సులువాయి గ్రామానికి చెందిన ఎన్ మల్లికార్జున గౌడ ఆదివారం అనారోగ్య కారణంతో మరణించడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ చురుకైన కార్యకర్తగా ఎన్నో సేవలను చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మండలంలో తనకంటూ ఓ స్థానాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నాయకులు ఆలూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ వెంకటరాముడు, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ, చిన్నహ్యాట శేషగిరి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, మండల అధ్యక్షులు ప్రసాద్,బేకరి వీరేశ మరియు కన్నడ కళా కారులు నాటికి సంస్థ కళాకారులు తదితరులు ఘన నివాళులర్పించారు.

# కట్ట మీద గంగమ్మ ఆలయంలో... ప్రత్యేకపూజలు ప్రారంభం

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్09 సూర్య న్యూస్** మండలం లోని జంగావాండ్లపల్లె పంచాయతీ చినిగేపల్లె సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ కట్టమీద గంగమ్మ ఆలయం లో విగ్రహావిష్కరణ పూజలు గణపతి పూజ తో సోమవారం సాయంత్రం వేద పండితులు ప్రారంభించారు. మూడు



రోజుల పాటు జరిగే శ్రీ శ్రీ శ్రీ కట్టమీద గంగమ్మ విగ్రహావిష్కరణ పూజలు చినిగేపల్లి, మారసానివారిపల్లె, కురవపల్లె, హరిజనవాడ గ్రామాల ప్రజలు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సామకోటి సహదేవరెడ్డి, నాగలక్ష్మి, గ్రామాల ప్రజలు ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా సాగుతున్నాయి.

# శ్రీ వెంగమాంబ సన్నిధిలో హుండీలు లెక్కింపు

**దుత్తలూరు డిసెంబర్ 09సూర్య న్యూస్ :** మండలంలోని నల్లవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి హుండీలు సోమవారం పి.కవిత, కార్యనిర్వహణాధికారి, శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము, నవాబుపేట గారి పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి వి. ఉష శ్రీ ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారి హుండీలు లెక్కించడం జరిగింది. మరియు తేదీ 07.08.2024 నుండి తేది 09.12.2024 వరకు అనగా 4 నెలల



2 రోజులకు గాను మొత్తము రూ.21,79,632/- లు నగదు వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నర్రవాడ బ్రాంచ్ మేనేజర్ మరియు సిబ్బంది, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బృందం మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నాం

**దాతల సహకారంతో ఆసుపత్రికి 4 ఫ్రీజర్ బాక్సులు వితరణ**

**కూటమి ప్రభుత్వానికి ప్రజల అవసరాలు తెలుసు:ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**


**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 09సూర్య న్యూస్:** ప్రజల అవసరాలు తెలిసిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. దాతల సహకారంతో



సమకూర్చిన రూ. 4 విలువైన 4 ఫ్రీజర్లను సోమవారం ఆసుపత్రికి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ నాయకులు ప్రజలను పట్టించుకోకుండా వారి జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిని దారుణాతి దారుణంగా వదిలేశారని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రిని 15 రోజులకు ఒకసారి సందర్శించి ఇక్కడి పరిస్థితులు మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి నలుగురు సభ్యులు ఉన్నారని, వారు కూడా ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు సలహాలు సూచనలు చేస్తున్నారని తెలిపారు.మార్చురిలో ఒకటే ఫ్రీజరు ఉందని, మరొకటి ప్రైవేటు వారు నిర్వహిస్తున్నారన్నారు. వారేమో డబ్బు కోసం చేయిచాపుతున్నారని తెలిసిందని, దీన్ని అధికారులు దృష్టికి తీసుకు వెళితే వారిని మందలించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ భవనమునందు దివ్యాంగులు రక్తదాన శిబిరము

**కావలి డిసెంబర్ 09 సుర్య న్యూస్** దివ్యాంగుల జాతీయ హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు దివ్యాంగుల కాలనీ ప్రెసిడెంట్ విభిన్న ప్రతిభా వంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండల వెంకట్రావు ఆధ్వర్యంలో 119వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకొనటం జరిగినది. సకలాంగుల కంటే దివ్యాంగులు తీసిపోరు సకలాంగులు కొంతమంది దివ్యాంగులను గౌరవించిన గౌరవించకపోయినా సమాజంలో మేము ఉన్నాము మేము కూడా సమాజానికి ఉపయోగపడతాము సమాజ సేవ చేస్తాము .అనే రకంగా దివ్యాంగుల దినం రోజున చెట్లు నాటడం రక్తదానం చేయటం మెడికల్ క్యాంపులు పెట్టటం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనటం. ఆటల పోటీలు పెట్టటం .మొదలగు కార్యక్రమాలన్నీ చేస్తున్నాము .ఇది కొంతమంది సకలాంగులకు ప్రేరణగకలిగిస్తున్నది. ఉన్నది అని మేము తలుచుకుంటూ ఉన్నాము .ఈరోజు మా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఆర్డిఓ వచ్చి మంచి సందేశమును ఇచ్చిరు. మాకు ఆర్డిఓ గారు డిఎస్పీ ఎమ్మార్వో కమిషనర్ వీరంతో అధికారులు మరియు అనదికారులు,విశిష్ట వ్యక్తి ఎమ్మెల్యే 14వ తేదీన పాల్గొని వీరందరూ మా తోటి మమేకమై మా యొక్క సమస్యలు తెలుసుకుంటూ మా అవసరాలు తీర్చుట దివ్యాంగులకు ప్రేరణను కలగజేయుటము మాకెంతో



ఆనందదాయకము .మా యొక్క ఆశయాలను సేవా గుణమును సమాజానికి తెలియజేయడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర ఎలకట్టలైనది కనుక మా కార్యక్రమాలలో పాల్గొన్న మా దివంగ సోదరులకు సోదరీమణులకు అన్ని రకముల వారికి మా యొక్క ధన్యవాదములు తెలుపుకుంటున్నాము కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులు తల్లిబోయిన శ్రీనివాసులు సుబ్రహ్మణ్యం ,గాలం మాలకొండయ్య ,కోడూరు సోమయ్య, ప్రళయ కావేరి రాజు ,మరియమ్మ ,భాష, శంకరు మొదలగు వికలాంగులు సుమారుగా 50 మంది వరకు పాల్గొన్నారు అని తెలిపారు.